

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 3, అక్టోబర్ 2026 16 పేజీలు




2లో

## అమిత్ షా కరీంనగర్ పర్యటన

సీపీ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా సమీక్ష



సీఎం సభతో బిఆర్ఎస్ నాయకులకు

# మైండ్ బ్లాక్

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : సీఎం సభ తో బిఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యి మతిభ్రమించి నట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బారి ర్యాలి , సభను విజయవంతం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. లక్ష మందికి పైగా ప్రజలందరూ హాజరైతే బిఆర్ఎస్ నాయకులకు పతనం మొదలైందని భయపడుతూ ముఖ్యమంత్రి అనే స్థానాన్ని మర్చిపోయి మాట్లాడారని అన్నారు.కేటీఆర్ గుండె లబ్ డబ్ అనకుండా రేవంత్ రేవంత్ అంటుం దన్నారు. ఇప్పుడు మూడు హోటళ్లు ఉన్నాయని కేటీఆర్ ఒప్పుకున్నా రన్నారు.

2లో

## మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించాలి



అహింస, సత్యాగ్రహ మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి దిశానిర్దేశం

గాంధీజీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.




2లో

## ఖైరతాబాద్ ఉప ఎన్నికకు కారకులైన.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టండి..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందాలతో ప్రజలను వారి ఆలోచన విధానాలను పక్కదోవ పట్టిస్తూ దోబుచులాడుతున్నాయని నాడు బిఆర్ఎస్ నేత కేసిఆర్, కాంగ్రెస్ పార్టీ నేతలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటే.. నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచారని.. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు కారకులైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను అక్కడి ప్రజలు రేపు బొంద పెట్టబోతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా దయ్య బట్టారు.

### అక్కడ బిజెపి గెలుపు తథ్యం.. కేంద్ర మంత్రి బండి సంజయ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

2లో




## మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించాలి

### అహింస, సత్యాగ్రహ మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి దిశానిర్దేశం

### గాంధీజీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

### జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను, ఆయన చూపిన అహింసా మార్గాన్ని స్మరించుకున్నారు. సాధారణ జీవితం గడుపుతూ అసాధారణమైన పోరాటం చేసిన గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.అహింసే ఆయుధంగా..బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని కలెక్టర్ అన్నారు. అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారని తెలిపారు. దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజలకు స్వాతంత్ర్య ఉద్యమం గురించి అవగాహన కల్పించడంతో పాటు పాదయాత్రలు, ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని గుర్తుచేశారు.నేటి తరానికి మార్గదర్శకంగాంధీజీ ఆచరించిన సత్యం, అహింస, శాంతి, సాదాసీదా జీవనం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. వ్యక్తిగత జీవితంలోనూ, ప్రజాజీవితంలోనూ నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను పుస్తకాల్లో చదవడంతోనే పరిమితం కాకుండా వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందని, వారి సేవలను నిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందన్నారు. యువత గాంధీజీ జీవితాన్ని, ఆయన సిద్ధాంతాలను తెలుసుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.స్వచ్ఛతపై గాంధీజీకి ప్రత్యేక అభిమతంపరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతకు మహాత్మా గాంధీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారని కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్రజల్లో అవగాహన కల్పించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

### అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీజీ: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ గారు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మ్మన ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓతీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్ ఐ లు వేణు, సైదులు, ఆర్ఎస్ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సభతో బిఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### 1400 శాతం ఆస్తులు ఎలా పెరిగాయి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** సీఎం సభ తో బిఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యి మతిభ్రమించి నట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బారి ర్యాలి , సభను విజయవంతం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. లక్ష మందికి పైగా ప్రజలందరూ హాజరైతే బిఆర్ఎస్ నాయకులకు పతనం మొదలైందని భయపడుతూ ముఖ్యమంత్రి అనే స్థానాన్ని మర్చిపోయి మాట్లాడారని అన్నారు.కేటీఆర్ గుండె లబ్ డబ్ అనకుండా రేవంత్ రేవంత్ అంటుం దన్నారు. ఇప్పుడు మూడు హోటళ్లు ఉన్నాయని కేటీఆర్ ఒప్పుకున్నా రన్నారు. హోటల్లో నిర్వహణ నీ వ్యాపారం అయితే సిరిసిల్ల ప్రజల కష్టాలు ఎవరి బాధ్యత అని కేటీఆర్ ని ప్రశ్నించారు.నేతన్నల మగ్గం మూగబోతుంటే నీ హోటళ్ల గదులు పెరిగాయా అన్నారు.సిరిసిల్ల నిన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నువ్వు సిరిసిల్లకు ఏమిచ్చావ్ అని,నువ్వు మాత్రం హైదరాబాద్ లో ఫైవ్ స్టార్ హోటళ్లు కట్టుకుంటావా అన్నారు. ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు .2009 నుండి 2026 వరకు 1400 శాతం ఆస్తులు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాలన్నారు .హరీష్ రావు ఆస్తులు 3400 శాతం ఎలా పెరిగయో సమాధానం చెప్పాలన్నారు.మీ వ్యాపార కిటుకు యువ పారిశ్రామిక వేత్తలకు క్లాస్ లు పెట్టి చెప్పాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ అకౌంట్ లో ఉన్న 1400 కోట్లు క్విడ్ ప్రో కో కింద వచ్చిన అవినీతి సొమ్ము అని మీ కవిత ,రమ్య రావు లు అంటున్నారన్నారు.కేటీఆర్ జిల్లా ఏర్పాటు చెయ్యలేం అని లేఖ రాసింది వాస్తవం కదా అన్నారు .సిరిసిల్ల గడ్డపై మూడు రంగుల జెండా ఎగరడం ఖాయం అన్నారు.మిడ్ మానేరు కు కాళేశ్వరం నీరు వచ్చినది అన్నవారికి కొద్దిగా సిగ్గు ఉండాలన్నారు.కాళేశ్వరం ఎప్పుడో కాళేశ్వరం కుంగి పోయిందన్నారు. మిస్టర్ వినోద్ రావు విను మీరు చేసిన అప్పులు మేము కడుతున్నామన్నారు. గుడి చెరువు పూడ్చడానికి అయిన ఖర్చు కేవలం 3



కోట్లే , మీరు పదుల కోట్లు అయినవి అన్నారు. మీరు కొత్తగా చెరువు తవ్వ లేదు ఉన్న చెరువును పూడ్చారన్నారు. బద్ది పోచమ్మ ఆలయా అభివృద్ధికి రాజన్న డిపాజిట్లతో భూ నిర్వాసితులకు డబ్బులు చెల్లించాలని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కూడా అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన వెయ్యి రోజులలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు వేలకోట్లతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేత కార్మికులకు బకాయి పెట్టిన నిధులను కూడా చెల్లించా మన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పైసా నిధులు విడుదల చేయలేద ్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, స్వరూప, బొద్దుల శ్రీనివాస్, గడ్డం నరసయ్య, వెంగళ లక్ష్మీనరసు , రోజా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు.జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి యువత గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను అనుసరిస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, రమేష్, సీఐలు మోగిలి, మధుకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఖైరతాబాద్ ఉప ఎన్నికకు కారుకులైన.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టండి..

### అక్కడ బిజెపి గెలుపు తథ్యం.. కేంద్ర మంత్రి బండి సంజయ్

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన నాటి నుండి రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందాలతో ప్రజలను వారి ఆలోచన విధానాలను పక్కదోవ పట్టిస్తూ దోబుచులాడుతున్నాయని నాడు బిఆర్ఎస్ నేత కేసిఆర్, కాంగ్రెస్ పార్టీ నేతలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటే.. నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచారని.. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు కారకులైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను అక్కడి ప్రజలు రేపు బొంద పెట్టబోతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా దయ్య బట్టారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మహాత్మ గాంధీ జన్మదిన ఉత్సవ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను తూర్పారా పట్టారు. రెండు పార్టీలు ప్రజల యోగక్షేమాలను మరిచి అధికారదాహంతో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ వ్యక్తిగత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను తుంగలో తొక్కి ప్రజలు నిలదీస్తున్న సమయానికి ఒకరిపై ఒకరు దూషనలు చేసుకోవడం విషయాన్ని పక్కదారి పట్టించడం ఆ రెండు పార్టీల చీకటి ఒప్పందంలో భాగమని బండి సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు రెండు పార్టీల బాగోతాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో దౌర్భాగ్యకరమైన పరిస్థితి ఆనాడు 10 సంవత్సరాలు అధికారంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు ఏ ఒక్కనాడు బిఆర్ఎస్ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గాంధీ, అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు గానీ, వర్ధంతి కార్యక్రమాలకు గానీ ఒక్కనాడు ఫాంహౌస్ నుండి బయటికి వచ్చిన పాపాన పోలేదని, ఇప్పుడు మూడు సంవత్సరాలుగా అధికారం కోల్పోయి ఫాంహౌస్‌కే పరిమితమై ఒక్కనాడు జాతిపిత జయంతి లాంటి కార్యక్రమానికి రాకపోవడం, నివాళులు అర్పించకపోవడం రాష్ట్ర ప్రజల దురదృష్టం అన్నారు. రేపు రాష్ట్రంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ముస్లింల ఓట్లను నమ్ముకుని ఉత్తర కుమారుల ప్రగల్భాలు పలుకుతున్నారని అక్కడ రెండు లక్షల పైచిలుకు ఓట్లు హిందువుల ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఆ నియోజకవర్గ ప్రజలు బొందపెడుతారని అక్కడ బిజెపి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని బండి సంజయ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం విషయానికి వస్తే.. అసెంబ్లీ ఎథిక్స్ కమిటీలో సమాలోచనలు జరుగుతున్నాయని దానిపై ఇప్పుడే ఏం చెప్పలేమన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మల్లేషం, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయగణపతి, బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకూర్, ఎర్రబెల్లి సంపత్ రావు, రమేష్ యాదవ్, కొలకాని రాజు, గుర్రం పర్శురాంలతో పాటు పలువురు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## అమిత్ షా కరీంనగర్ పర్యటన:

### సీపీ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా సమీక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 4న కరీంనగర్‌లోని ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో జరగనున్న సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో గురువారం ఖిఅడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ఖి సమావేశం నిర్వహించి పర్యటన భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు.

**పర్యటన విశేషాలు భద్రతా ఏర్పాట్లు:**

ప్రధాన కార్యక్రమాలు: ప్రతిమ డీమ్డ్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, సిల్వర్ జూబ్లీ పైలాన్ ఆవిష్కరణ, ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం, విద్యార్థులతో ముఖాముఖి.

**భద్రతా చర్యలు:** హెలిప్యాడ్, సభా ప్రాంగణం, విఐపి/సాధారణ పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశనిష్క్రమణ మార్గాల వద్ద పటిష్ట భద్రతపై అధికారులతో సీపీ సమీక్ష నిర్వహించారు.

**కమిషనర్ ఆదేశాలు:** భద్రతా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించాలని సీపీ గౌష్ ఆలం ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు ప్రతిమ మెడికల్ కాలేజ్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి..

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఐజేయూ డిమాండ్ !

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని, సమస్యలను పరిష్కరించి, హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) డిమాండ్ చేసింది. ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశ నిర్ణయం మేరకు, మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజేఐజేయూ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ూపాత్రికేయుల డిమాండ్ల దిన్మం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో నిరంతరం వార్తల సేకరణ కోసం కష్టపడే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, వారి హక్కులను సమర్థవంతంగా పరిరక్షించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సమాజం కోసం ప్రాణాలు అర్పించిన అమర జర్నలిస్టుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. జర్నలిస్టుల హక్కులు మరియు భద్రతను తక్షణమే కాపాడాలంటూ పాత్రికేయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని అధికారులకు తమ డిమాండ్లతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధాన డిమాండ్లు ఇవే.. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూ జేఐజేయూ జిల్లా అధ్యక్షులు మల్లవర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమైన పత్రికారంగం, మీడియా సిబ్బంది రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రంగంలోకి దిగాలని డిమాండ్ చేశారు. డిజిటల్



యుగానికి అనుగుణంగా నూతన సమగ్ర మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కేంద్ర రక్షణ చట్టాన్ని తీసుకొని రావాలని కోరారు.కొత్త కార్మిక కోడ్‌ల వల్ల నష్టపోయిన చట్టబద్ధ రక్షణలను పునరుద్ధరించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ రంగాల వారికి నూతన వేతన మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఉచిత నగదు రహిత వైద్య సేవలందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, కొమురోజు చంద్రమోహన్, అంకరి కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, లైసెట్టి రాజు, ఏనుగు తిరుపతిరెడ్డి, కన్నం చంద్రమోళి, తగరం రాజు, కొమురవెల్లి భాస్కర్, కత్తెర్ల శ్రీనివాస్ యాదవ్, గొర్రె తిరుపతి తదితర సీనియర్ జర్నలిస్టులు, నియోజకవర్గ, మండల స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోత్కపల్లి ఆర్ఓబి నిర్మాణానికి స్థల పరిశీలన

### గ్రామస్తుల కోరిక మేరకు నిర్మాణానికి చర్యలు: ప్రభుత్వ విప్ విజయరమణరావు

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణం చేపట్టేందుకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థల పరిశీలన చేశారు. పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాల నుంచి మార్కెట్ ల్యాండ్‌ను ఆనుకుని గుంపుల రోడ్డుకు కనెక్టివిటీ కల్పించే ప్రాంతాన్ని గ్రామస్తుల అభిప్రాయం మేరకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.అనంతరం పోత్కపల్లి నుంచి రూపునారాయణపేట వరకు,పోత్కపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను అలాగే ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే విజయ రమణారావు పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ పోత్కపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల అభిప్రాయాల మేరకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. జమ్మికుంట రైల్వే బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం పోత్కపల్లి రైల్వే బ్రిడ్జికి సంబంధించిన స్థలాన్ని తుది నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పోత్కపల్లి-రూపునారాయణపేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులను కూడా పరిశీలించినట్లు తెలిపారు.



అదేవిధంగా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో చేపట్టిన సిసి రోడ్ల పనులను పరిశీలించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల తహసీల్దార్ వనజ నాయక్, ఎంపీడీవో అనిల్ రెడ్డి, అధికారులు,మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, ఉపసర్పంచ్ రెడ్డి రజినీకాంత్, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్లు డాక్టర్ దాసరి రాజన్న, ఆళ్ల రాజిరెడ్డి, బొంగోలి శ్రీనివాస్ గౌడ్, అంకం రమేష్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్లు నారాయణ, ప్రదీప్, రెడ్డి శ్రీనివాస్, పుప్పాల శంకర్,తిప్పారపు సంపత్, నిర్ల శ్రీనివాస్, రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి,వంగ శ్రీనివాస్, ఐలయ్య యాదవ్, రాచర్ల రాకేష్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు డైరెక్టర్లు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల ప్రెస్ క్లబ్ పోత్కపల్లిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు విలేకరులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు చెరుకు శంకరయ్య , ప్రెస్ క్లబ్ సలహాదారు ఇరుకుల వీరేశం, పాత్రికేయులు సల్పాల ప్రశాంత్, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి.

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం యూత్ ఓదెల మండల అధ్యక్షుడు పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో, పోత్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లూరి రాజకుమార్ సారథ్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు గాంధీజీ చూపిన



సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడు పుల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి చంద్రమోహన్, కోశాధికారి పుల్లూరి రజినీకాంత్, కార్యదర్శి వేనిశెట్టి శ్రీధర్, కులసంఘ సభ్యులు ఆకుల సంపత్, పుల్లూరి భాస్కర్, ఇరుకుల శ్రీనివాస్, పుల్లూరి శేషికుమార్, సాయి, మదన్‌మోహన్, పుల్లూరి కుమార్, పుల్లూరి వెంకటేశ్వర్లు, కండెం కైలాసం, సుద్దాల వెంకటేశ్వర్లు, గర్రెపల్లి సాయి గణేష్, కండెం మాణితేజ, ఎలుగురి చైతన్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు టి.కె. రమేష్ మృతికి సంతాపం

**ఓదెల,ప్రభాతవార్త:** సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ పాత్రికేయుడు టి.కె. రమేష్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద రమేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.. రమేష్ సుదీర్ఘకాలం పాత్రికేయ రంగంలో కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన మృతి పాత్రికేయ రంగానికి, ఈ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసారపు శ్రీనివాస్, యాదగిరి, సమ్మయ్య, తుంగని అశోక్, తుమ్మల కొండయ్య, అసరి వెంకటేష్, బండారి చంద్రయ్య, జీగురు రాజేందర్, మాడిసేటి శంకరయ్య, ముంజల లాలు తదితరులు పాల్గొని ఘనంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు.



## నేరాలు-దారుణాలు





## గౌడ యువజన సంఘం ఆర్థిక సహాయం

**చొప్పదండి,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన గౌడ కులస్తురాలు బొడిగె మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం గౌడ యువజన సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయంతో పాటు , ఎస్కే పౌల్ట్రీ వారు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, మాజీ అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య, యువజన సంఘం సభ్యులు బత్తిని ప్రశాంత్, నరేష్, బత్తిని ప్రవీణ్, బట్టు నరేష్, గంగాధర్ ఉన్నారు .



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఓదెల,ప్రభాత వార్త:** ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను తహసిల్దార్ బి వనజా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ వనజ తో పాటు కార్యాలయ సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు దేశ స్వతంత్రం కోసం మహాత్మా గాంధీజీ పోషించిన పాత్రను అయినా అహింస సిద్ధాంతాలను తను చేసిన త్యాగాలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆరైలు గౌతమ్ చంద్రమోళి జూనియర్ అసిస్టెంట్ సాయి ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ వేదికపై గోదావరిఖని విద్యార్థి

### లాల్‌బహదూర్ శాస్త్రి సేవలపై ప్రసంగం



**గోదావరిఖని,ప్రభాత వార్త:** పారిశ్రామిక ప్రాంతానికి చెందిన గోదావరిఖని పీజీ కళాశాల ఎంబీఏ విద్యార్థి అలుగు ఉభయరెడ్డి జాతీయస్థాయి కార్యక్రమంలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించారు. మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ నిర్వహించిన నో యువర్ లీడర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లాల్‌బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు, ఆయన పాటించిన విలువలపై ఉభయరెడ్డి ప్రసంగించారు.వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026లో తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఉభయరెడ్డి ఐదో స్థానం సాధించారు. గోదావరిఖని వంటి పారిశ్రామిక ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయస్థాయి వేదికపై తెలంగాణ తరఫున పాల్గొనడం పట్ల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వై. ప్రసాద్ అభినందించారు. అధ్యాపకులు రవి, అంబిక, రఘుపతి, సుధ, అనిల్, రవీందర్, శ్యాంప్రసాద్, సతీష్, జ్యోతి తదితరులు ఉభయరెడ్డిని అభినందించారు.

## నీటి సమస్యను పరిష్కరించాలంటూ విజ్ఞప్తి..



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలం లోని రేగడి మద్దికుంట దుబ్బపల్లి గ్రా మంలో తాగునీటి సమస్యను పరిష్క రించాలంటూ బీసీ జాతీయ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్‌గౌడ్ అధికారులను కోరారు. గ్రామంలో తాగునీటిలో పురుగులు కనిపించడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సంజీవ్‌గౌడ్ వెంటనే సుల్తానాబాద్ ఎంపీడీవో, గ్రామ కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కారం చేసిన ఎంపీడీవో దివ్యదర్శనరావుకు సంజీవ్‌గౌడ్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 7వ తేదీన జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఈనెల 7వ తేదీన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నూతన అధ్యక్షులుగా నియమించబడ్డ కోరుట్ల పట్టణానికి చెందిన ఎంఏ నయీమ్ ప్రమాణ స్వీకారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు పట్టణంలో గల సిఎస్ గార్డెన్లో నిర్వహించనున్నారు. జిల్లాలోని మైనార్టీ సోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్ లో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయ కులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

### 99వ జయంతి వేడుకలు పోస్టర్ ఆవిష్కరణ...



**కోరుట్ల, ప్రభాతవార్త :** మాజీమంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 4వ తేదీన నిర్వహించిన జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :** నిరుపేద బిడ్డ పెళ్లికి మేనమామ మాదిరిగా పెద్ద దిక్కు అయి కల్యాణ లక్ష్మీ పథకం ద్వార ఒక లక్ష రూపాయలు అందించి ఇప్పటికి పన్నెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల హామీల్లో లేకున్నా కూడా పెదవారి గురించి ఆలోచించి ఇంతటి గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ గారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారతానికి శ్వేత స్వేచ్ఛ స్వాతంత్రం అందించడం కోసం గాంధీజీ చేసిన పోరాటం పెంచుకున్న శాంతి అహింస



మార్గం భారతీయులకే కాదని యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుల హక్కుల పరిరక్షణకు కృషి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జిల్లాలో సీనియర్ సిటిజెన్స్ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రము లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం అధ్యక్షతన అంతర్జాతీయ వయో వృద్ధుల పక్షోత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని హరి అశోక్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కోరుట్ల, కథ లాపూర్, మేడి పల్లి మండలా లకు చెందిన 36 మంది సీనియర్ సిటిజెన్లను సన్మానించి, వృద్ధుల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్,, కోశాధికారి ఎన్. లక్ష్మి నారాయణ, అల్లూరి బాపు రెడ్డి, పీసరి అశోక్, ఏ. వెంకటేశ్వర్రావు, బ్రహ్మయ్య గుంటుక సాంబమూర్తి పాల్గొన్నారు.

## ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మంటపం లో ఆదివారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించే ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం హార్ట్ ఫుల్ నెస్ ధ్యానోత్సవం కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాన్ని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ పద్ధతిలో ప్రతి రోజు 15 నిమిషాలనుండి 30 నిమిషాలు ధ్యానం చేయడం వలన ఒత్తిడి పోయి మనసు ప్రశాంతంగా ఉంటుందని, కుటుంబం లోను సమాజంలోనూ మానవ సంబంధాలు మెరుగు పడతాయని, ఈ అవకాశాన్ని కోరుట్ల పట్టణ ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ కోరుట్ల అభ్యాసీలు డాక్టర్ అనురాధ, నల్ల రాజయ్య, గంగయ్య, సదాశివ్, శక్కరి సతీష్, రాజేందర్, కటుకం సురేందర్, శ్రీనివాస్, జగ్గయ్య, రమేష్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## కోరుట్లలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్పర్సన్ వసంత తిరుమల కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద గల మహాత్మా గాంధీజీ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి వసంత తిరుమల, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్, పలు వార్డుల కౌన్సిలర్స్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. సత్యం, శాంతి, అహింస మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించిందని, గాంధీజీ జీవితం ప్రపంచవ్యాప్తంగా శాంతి, మానవత్వం, అహింసకు ప్రతీకగా నిలస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ నాయకులు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" శ్రమదాన్

కోరుట్ల, ప్రభాతవార్త :



"స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలో "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" పేరిట భారీ శ్రమదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రమైన, పచ్చని మరియు సుస్థిరమైన కోరుట్ల నిర్మాణమే ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ శ్రమదాన్ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని దుకాణదారులు, వ్యాపారస్థులు, పారిశుధ్ధ కార్మికులు భాగస్వాములు కాగా పట్టణంలోని ముఖ్య వీధులు, బహిరంగ ప్రదేశాలను అందరూ కలిసికట్టుగా శుభ్రం చేశారు. కోరుట్లను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజుతో ముగిసేది కాదని, దానిని మనమందరం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇదే సామాజిక భాగస్వామ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ జవాన్లు, దుకాణదారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో కీలకం

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూపోలీస్ క్రీడాపోటీల్లో 7 పతకాలు కైవసం చేసుకున్న రామగుండం కమిషనరేట్ క్రీడాకారులు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** పోలీసుల శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. హైదరాబాద్‌లోని ఆర్ బీవీ ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026 క్లస్టర్‌లసి పోటీల్లో కాళేశ్వరం జోన్1 తరఫున పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో 1 రజతం, 6 కాంస్య పతకాలు సాధించి మొత్తం 7 పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పతకాలు సాధించిన క్రీడాకారులను సీపీ అంబర్ కిషోర్ ఝూ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో రామగుండం కమిషనరేట్ తరఫున మొత్తం 17 మంది క్రీడాకారులు పాల్గొనగా.. టేబుల్ టెన్నిస్ విభాగంలో 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఏసీపీ ప్రతాప్, డబ్ల్యూపీసీ ఎం. వనిత జోడీ, 40 ప్లస్ సింగిల్స్‌లో పీసీ ఎం. ఉదయ్ కిరణ్, ఓపెన్ ఉమెన్స్ డబుల్స్‌లో డబ్ల్యూపీసీ కె. విజయ, కే. దీప జోడీ, 40 ప్లస్ ఉమెన్స్ డబుల్స్‌లో డబ్ల్యూపీసీ ఎం. వనిత, కె. విజయ, 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో పీసీ డి. రాజేందర్, డబ్ల్యూపీసీ ఎం. వనిత జోడీ కాంస్య పతకాలు సాధించాయి. అలాగే బ్యాడ్మింటన్ విభాగంలో ఓపెన్ సింగిల్స్‌లో కె. సురేష్ రజత పతకం, ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కె. సురేష్, కె. విజయ జోడీ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ, విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి కమిషనరేట్‌కు మంచిపేరు తీసుకురావడం అభినందనీయమని, పోలీసు విధుల్లో నిరంతరం ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపుతున్న పోలీసు అధికారులను శాఖ తరఫున ప్రోత్సహిస్తూ అవసరమైన సహకారం అందిస్తామని, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆరఎసఐలు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

**అంతర్గాం, ప్రభాత వార్త :** రామగుండం పట్టణం లోని రైల్వే స్టేషన్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ దస్తగిరి తల్లి అనారోగ్యం తో భాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దస్తగిరి ఇంటికి వెళ్లి దస్తగిరి తోపాటు ఆయన సోదరులు, తండ్రి ని పరామర్శించారు. ఈ సందర్భంగా భాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి ఓదార్చారు. అదే విధంగా అంతర్గాం మండల పరిధి లోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందగా పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు,కార్పొరేటర్లు, సర్పంచ్ లు పాల్గొన్నారు..

## గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, ఉపాధి హామీ పనులు, మోలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచే దిశగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వీబీజీ రాంజీగా మార్చడంతో పాటు కూలీలకు 125 రోజుల పని దినాలను కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామంలో అవసరమైన మోలిక వసతులు,అభివృద్ధి పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కేటాయించే నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసేం దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామ అవసరాలకు అనుగుణంగా అభి వృద్ధి పనులను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిధులను పారద ర్శకంగా వినియోగిస్తూ ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని గ్రామస భలో తీర్మానించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత రాజ్‌కుమార్,వార్డు సభ్యులు పబ్బాల శంకరయ్య, సేరి నర్సింగం, నిట్టు అంజయ్య, జన్నారపు పద్మ, మారం లావణ్య, గ్రామస్తులు టెక్కం రవి, సి.పెళ్లి అంజయ్య, బైర సతీష్, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ మోహిన్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**సర్పంచ్ కుంటూరి అంజమ్మ లక్ష్మణ్**

**జూలపల్లి,ప్రభాతవార్త:** గాంధీ జయంతి సందర్భంగా జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంటూరి అంజమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ కోరుకంటి హరికిషన్ కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించు కున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు.గాంధీజీ జీవితాంతం సత్యం,శాంతి,అహింస సిద్ధాంతాలను పాటిస్తూ దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున మాత్రమే గుర్తు చేసుకో కుండా, ఆయన చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు.

## యాదవ సంఘం కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఏర్పాటు చేయాలి

**కార్యక్రమానికి ముఖ్య బాధ్యులు గైర్హాజరుపై సభ్యుల అసంతృప్తి**

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండల అఖిల భారత యాదవ సంఘం ప్రస్తుత కమిటీని పునఃసమీక్షించి,అన్ని గ్రామాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని పలువురు యాదవ సంఘం సభ్యులు కోరుతున్నారు.సంఘం ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన కార్యక్రమానికి మండల అధ్యక్షుడు,ఉపాధ్యక్షులుయూత్ యాదవ సంఘం అధ్యక్షుడు తదితర ముఖ్య బాధ్యతలు కలిగిన కొందరు నాయకులు హాజరు కాకపోవడంపై సభ్యుల్లో అసంతృప్తి వ్యక్తమైందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమం సందర్భంగా మండల అధ్యక్షుడిని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఫోన్ స్విచ్‌ఆఫ్‌లోకి వెళ్లిందని నిర్వాహకులు పేర్కొన్నారు.సుమారు ఇరవై నుంచి ముప్పై సార్లు ఫోన్ చేసినట్లు తెలిపారు.అయితే ఈ అంశంపై మండల అధ్యక్షుడి వివరణ ఇంకా వెలువడాల్సి ఉంది. కొత్త కమిటీని పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.అదేవిధంగా ప్రస్తుత కమిటీపై వచ్చిన అభ్యంతరాలు, కార్యక్రమానికి గైర్హాజరైన నాయకులపై సంబంధిత బాధ్యుల వివరణ తీసుకోవాలని సభ్యులు సూచిస్తున్నారు. సంఘంలో ఐక్యత, సమన్వయం, పారదర్శకత పెంపొందేలా సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కమిటీపై పునఃసమీక్ష చేపట్టాలని వారు కోరుతున్నారు.

## విదేశీ విద్యానిధి దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విదేశీ విద్యానిధి దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపును జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం 2026 ఆగస్టు లేదా సెప్టెంబర్ దశకు సంబంధించిన దరఖాస్తుల సమర్పణ గడువును మరో 15 రోజులు పొడిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 30తో ముగియాల్సిన దరఖాస్తుల గడువును అక్టోబర్ 15, 2026 వరకు పొడిగించామని పేర్కొంటూ, విదేశాల్లో మాస్టర్స్, డాక్టరల్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హత కలిగిన బీసీ, ఈబీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరులు కలుపుకొని రూ. 5 లక్షల లోపు ఉండాలని, దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థి వయస్సు 35 సంవత్సరాలు దాటకూడదని, డిగ్రీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. అదేవిధంగా జీఆరఈలో 260 మార్కులు లేదా జీమ్యాట్‌లో 500 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో నిర్దేశిత మార్కులు సాధించి ఉండాలని, టోఫెల్‌లో 60 మార్కులు లేదా ఐటల్స్‌లో 6.0 బ్యాండ్ లేదా పీటీఈలో 50 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో అర్హత సాధించి ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ కోరారు. రిజిస్ట్రేషన్, దరఖాస్తు విధానం, అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ తెలంగాణ ఈపాస్ డాట్ సీజీజీ డాట్ జీవోవి డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓపెన్ ఇంటర్ (సైన్స్ అండ్ ఆర్ట్స్) కోర్సుల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్ఎస్) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి గాయత్రి జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. పెద్దపల్లి క్రిస్టియన్ కాలనీలోని గాయత్రీ జూనియర్ కళాశాలలో సైన్స్, ఆర్ట్స్ విభాగాలలో ఓపెన్ ఇంటర్ అభ్యసించాలనుకునే వారికి అద్భుతమైన అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. చదువును ముందుకు తీసుకెళ్లాలనుకునే వారు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారు, ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారు టీఓఎస్ఎస్ ద్వారా ఈ కోర్సులో చేరవచ్చని పేర్కొన్నారు. ఈ విద్యా అర్హత ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలతో పాటు, ఉద్యోగంలో పదోన్నతులు పొందడానికి, డిగ్రీ సహా ఇతర హైయర్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో చేరడానికి ఈ సర్టిఫికేట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అడ్మిషన్లు పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 ఆఖరు తేదీ అని తెలిపారు. పూర్తి వివరాల కోసం క్రిస్టియన్ కాలనీ, పెద్దపల్లిలోని గాయత్రీ జూనియర్ కళాశాలను సందర్శించాలని, లేదా 9849925586 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కొనియాడారు. పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 2, 6, 21, 27 మరియు 30వ వార్డుల పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి, స్థానిక కౌన్సిలర్ల చేతుల మీదుగా మహిళలకు నూతన చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ చీరలు అందడంతో మహిళల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద మహిళకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పస్తాము లక్ష్మి జంపయ్య, వెన్నం సుజాత రవీందర్, వునుకొండ సరస్వతి వైకుంఠం, మాక్స్‌దా బేగం శంశీర్ బేగ్, వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, మెప్మా ఓబీలు, స్థానిక వార్డు మహిళలు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శాస్త్రి యువజన సంఘం ఆధ్వర్యం లో ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

**మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:**

దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శాస్త్రి యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అధ్యక్షుకు కోట గంగాధర్ ఆధ్వర్యం లో శాస్త్రి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించామనీ నాలుగు పాఠశాలల నుంచి మొత్తం 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విజేతలకు అందజేశామనీ అన్నారు.శాస్త్రి దేశానికి తీసుకువచ్చిన సంస్కరణలు, ఆయన ఇచ్చిన జై జవాన్ – జై కిసాన్ నినాదం, అలాగే ఆయన నాయకత్వ లక్షణాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో



ఈ కార్యక్రమాన్ని నిర్వహించమనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రి యువజన సంఘం సభ్యులు వేముల కిషన్, శికారి రాము, వేముల దయాకర్, బొమ్మకంటి గోపి, వెంకటరమణ, వేముల ప్రభాకర్, కేదారినాథ్, అఖిల్, హర్షిత్ శాస్త, మహేష్, వినయ్, నితిన్, ప్రభాకర్, సందీప్, నరేష్, నాగరాజు, శ్రవణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ములు చూపించిన బాటలోనే నడుద్దాం

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి**

**.మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మ గాంధీ, భారత రత్న లాల్ బహదూర్ శాస్త్రీ లు చూపిన బాటలో నడుద్దామని మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనాడు మన స్వేచ్ఛ, స్వాతంత్రం తో జీవిస్తున్నాం అంటే ఆనాడు మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లు చేసిన త్యాగమే కారణం అన్నారు. ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు శాస్త్రి అందించిన సంస్కరణలు కూడా దేశానికి ఎంతోగానో ఉపయోగపడ్డాయాని కొనియాడరు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కార్యవర్గ సభ్యులు పోలకొండ దయాకర్ వర్మ, ద్యావని సత్యనారాయణ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు., భారత రత్న లాల్ బహదూర్ శాస్త్రి లు చూపిన బాటలో నడుద్దామని మెట్ పల్లి బార్



అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం వారి జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనాడు మన స్వేచ్ఛ, స్వాతంత్రం తో జీవిస్తున్నాం అంటే ఆనాడు మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లు చేసిన త్యాగమే కారణం అన్నారు. ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు శాస్త్రి అందించిన సంస్కరణలు కూడా దేశానికి ఎంతోగానో ఉపయోగపడ్డాయాని కొనియాడరు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కార్యవర్గ సభ్యులు పోలకొండ దయాకర్ వర్మ, ద్యావని

# మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ లింబాద్రి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు**

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త**

:జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలో గాంధీజీకి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ఏషియన్ థియేటర్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబుతో పాటు కార్యవర్గ సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి, జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస,



సత్యం, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జ్వరాల పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దు

**మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి.**

**మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:**

మండలంలో ప్రస్తుతం నమోదవుతున్న జ్వరాలు ప్రధానంగా సాధారణ సీజనల్,వైరల్ జ్వరాలు, ఫ్లూ లాంటి లక్షణాలతో కూడిన జ్వరాలేనని,ఇట్టి జ్వరాల పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రస్తుతం డెంగ్యూ,మలేరియా కేసులు నమోదైనట్లు నిర్ధారణ కాలేదని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉపకేంద్రాల పరిధిలో జ్వరాలతో వచ్చే వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, నిరంతర ఫీవర్ సర్వైలెన్స్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.అలాగే అనుమానాస్పద జ్వర కేసులను గుర్తించి అవసరమైన పరీక్షలు చేయడంతో పాటు,తగిన చికిత్స అందిస్తూ,పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు ఇంటింటా జ్వర సర్వే నిర్వహిస్తూ,జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందిస్తున్నారని ఆయన తెలిపారు.గ్రామాల్లో దోమల నివారణ,పరిసరాల పరిశుభ్రత,నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం వంటి చర్యల వల్ల సీజనల్ వ్యాధుల నివారణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చేపడుతున్నట్లు




తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఆయా గ్రామాల్లో పరిస్థితి అదుపులోనే ఉందని, ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.ఒక వేల జ్వరం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, తలనొప్పి,శ్వాస సంబంధిత లక్షణాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని,ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, సీజనల్ వ్యాధులపై పర్యవేక్షణ,వ్యాధి నివారణ చర్యలను నిరంతరం కొనసాగిస్తోందని డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి తెలిపారు.

# మొగిలిపేటలో ప్లాస్టిక్ నిషేధం

**ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా**

**మల్లాపూర్, ప్రభాతవార్త:**

మండలంలోని మొగిలిపేట గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు, స్పూన్లు, స్ట్రాలు, వాటర్ ప్యాకెట్ల వినియోగాన్ని నిషేధించింది. ప్రజలు బట్ట సంచులు వినియోగించాలని సూచించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 5 వేల జరిమానా, పునరావృతమైతే దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త





# హార్ట్‌ఫుల్‌నెస్ ఉచిత ధ్యాన శిక్షణ పోస్టర్‌ఆవిష్కరణ

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**

హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం 'ధ్యానోత్సవం' పోస్టర్‌ను మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, న్యాయవాది పడిగెల శ్రీనివాస్, దొంతుల పవన్, అల్లకట్టు సత్యనారాయణ, మహాజన్ నవీన్, కౌన్సిలర్లు నవీన్, అజయ్, కోట జీవన్, శ్యామ్, శివానందం, కంఠాల ఆనందం, వేణు, పడిగెల శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పట్నం శేఖర్ నియామకం



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**

మెట్‌పల్లి పట్టణంలోని 13వ వార్డు రేగుంటకు చెందిన పట్నం శేఖర్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా శుక్రవారం నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి షాకీర్ అందజేశారు. ఈ సందర్భంగా పట్నం శేఖర్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు నందయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.డి. షాకీర్లకు పట్నం శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాఘవపేటలో జల్ జీవన్ మిషన్‌పై అవగాహన



**మల్లాపూర్ ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సర్పంచ్ తోట శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి, జల్ జీవన్ మిషన్‌లో భాగంగా నీటి సంరక్షణ, సద్వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.గ్రామాభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై గ్రామసభలో చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.జల్ జీవన్ మిషన్‌లో భాగంగా "ఆర్ఓ వాటర్ వద్దు.. నల్లా నీరు ముద్దు" అనే సందేశంతో సురక్షి తమైన నల్లా నీటి వినియోగం, నీటి వృథా నివారణ, నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ తార, ఏఈ మహేష్, వ్యవసాయ శాఖ ఏ డి ఏ రమేష్,ఏ్ల లావణ్య, ఏఈఓ రంజిత్, పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య వార్డ్ సభ్యులు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**ముస్తాబాద్ ప్రభాతవార్త:**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యములో గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మేజర్ గ్రామ పంచాయతీలో వున్నా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి,సామాజిక సమానత్వం వంటి విలువలకు కట్టుబడి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు.గాంధీజీ చూపిన మార్గం కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక



న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ వంటి విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని గజ్జెల రాజు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ ,గాంధీజీ భారతదేశానికి స్వాతంత్రం సాధించడమే కాకుండా,సమాజంలో శాంతి,సోదరభావం, సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేశారని అన్నారు.గాంధీజీ ఆలోచనలు మరియు ఆశయాలు కాంగ్రెస్ పార్టీ చారిత్రక ప్రస్థానంలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు.సత్యం, అహింస, ప్రజాస్వామ్యం, పేదలు మరియు బల హీన వర్గాల సంక్షేమం వంటి గాంధీజీ విలు వలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ దేశ సమైక్యత,సామాజికత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యు వజన నాయకులు ఎన్ఎస్ యు ఐ,నాయకులు అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## జల్ జీవన్ జల్ అర్పణ్ దివస్ కార్యక్రమం ప్రారంభం

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్లపల్లి మండల కేంద్రంలో జల్ అర్పణ్ దివస్ కార్యక్రమాన్ని సర్పంచ్ మోర లక్ష్మీ రాజం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షి త తాగునీరు అందించడమే లక్ష్ యమని,నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని పిలుపు నిచ్చారు.అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి ని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ ఈఈ సుమలత,డీఈ పావని,ఏఈ వెంకటేశం, సర్ కో ఆర్డినేటర్ జలగం ప్రవీణ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఐడీఓసీలో నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతం త్ర్య పోరాటంలో గాంధీజీ సేవలను కొనియా డారు. ఆ మహనీయుడి బాటలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మైనింగ్ ఏడీ క్రాంతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి శ్రీరామ్ సేన యూత్ చేయూత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని తాళ్లపెల్లి గ్రామానికి చెందిన బంగారి రాజు అకాల మరణంతో బాధిత కుటుం బాన్ని శ్రీరామ్ సేన యూత్ సభ్యులు శుక్రవారం పరామర్శించారు.కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భ ంగా తమ వంతు సహాయంగా నిత్యావసర సరుకులను అందజేశారు.25 కిలోల బియ్యం,5



లీటర్ల వంటనూనెతో పాటు రూ.2 వేల నగదును కుటుంబ సభ్యులకు అందించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని శ్రీరామ్ సేన యూత్ సభ్యులు తెలిపారు. అకాల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సేన యూత్ సభ్యులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# పంటను కాపాడుకునే ఆరాటంలో ప్రాణాలొదిలిన దంపతులు!

**కాలయముడైన విద్యుత్ తీగ**

**కౌలు రైతు దంపతుల విషాదాంతం**

**నమ్మి దుక్కిదున్నిన నేలతల్లి ఒడిలోనే నూరేళ్ల నిద్ర**

**గంభీరావుపేటలో తీవ్ర విషాదం..**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

పచ్చని పంటను పందికొక్కులు, అడవి జంతువులు నాశనం చేయకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాలనుకున్నారు. కానీ, ఆ ఆరాటమే వారి ప్రాణాలకు ఉరితాడు అవుతుందని ఊహిం చలేకపోయారు. కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, ఒకే బాటలో సాగిన ఆ దంపతులు.. ఆఖరికి మృత్యువులోనూ ఒకరినొకరు విడువకుండా అనంత లోకాలకు వెళ్లిపోయారు. గంభీరావు పేట పరిధిలో చోటుచేసుకున్న ఈ హృదయ విదారక ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

గంభీరావుపేటకు చెందిన గంట దేవయ్య (65), లక్షి మ్మ (58) దంపతులు. ఉన్న ఊరిలోనే పొలాన్ని కౌలుకు తీసుకుని, చెమటను చమురుగా మార్చి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అహర్నిశలూ శ్రమిస్తూ, ఎంతో ఆశతో పెంచుకుంటున్న పంట అడవి జంతువుల పాలవకూడదని తాపత్రయపడేవారు. ఇందులో భాగంగానే పొలంలోని స్టార్టర్ డబ్బా నుంచి రక్షణగా విద్యుత్ వైరును ఏర్పాటు చేసుకున్నారు.

ఎప్పటిలాగే గురువారం సాయంత్రం దంపతులిద్దరూ కలిసి చిరునవ్వుతో పొలం వైపు



అడుగులు వేశారు. కానీ, ఆ రాత్రే వారి జీవితాల్లో చివరి రాత్రి అవుతుందని ఎవరూ అనుకోలేదు. పొలం వద్ద అమర్చిన రక్షణ విద్యుత్ వైరు ప్రమాదవశాత్తు తగలడంతో.. ఒక్క క్షణంలో విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

శుక్రవారం ఉదయం పొలం వైపు వెళ్లిన పక్క రైతు గొల్ల నిశాంత్, ఆ దంపతులు మృతిచెంది పడి ఉండటాన్ని చూసి దిగ్భ్రాంతి చెందాడు. వెంటనే వారి కుమార్తె భాగ్యలక్షి మ్మకి సమాచారం అందించాడు. ఆ వార్త వినగానే పరుగున వచ్చిన కుమార్తె, తల్లిదండ్రుల మృతదేహాలపై పడి రోదించిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కంటితడి పెట్టించింది.

తమ పంటను కాపాడుకునే క్రమంలోనే ఈ ఘోరం జరిగిందని, తమకు ఎవరిపైనా అనుమానాలు లేవని కుమార్తె భాగ్యలక్షి మ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని బతికిన అమాయక కౌలు రైతు దంపతులు ఇలా ఒకేసారి అనంత లోకాలకు వెళ్లిపోవడంతో గంభీరావుపేట గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

సిరిసిల్ల వార్త



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త**



తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగేల రాజు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని అడుగుజాడల్లో యువత నడవాలని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు,సర్పంచ్ మోర లక్ష్మీ రాజం,సర్ కో ఆర్డినేటర్ టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,నాయకులు మచ్చ శ్రీనివాస్,లింగాల భూపతి,సుద్దాల కర్ణాకర్,సుద్దాల శ్రీనివాస్,ఎడ్ల తిరుపతి,ముక్క వాసు,రాపెల్లి ఆనందం,తిరుపతి రెడ్డి,కోడం శ్రీధర్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అబ్బు విట్టల్ రెడ్డి లు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి అనంతరెడ్డి,సింగిరెడ్డి మాధవరెడ్డి,పల్లె లక్ష్మారెడ్డి,ముచ్చంతుల గోపాల్ రెడ్డి,యేలేటి విజయ్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ రెడ్డి సంఘం ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి గ్రామస్తులు,రెడ్డి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## 17వ బెటాలియంలో ఘనంగా జయంతి వేడుకలు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి , భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం 17వ పోలీస్ బెటాలియన్, టి జి ఎస్ పి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ పి.జే.పి.సి. చటర్జీ మహాత్మా గాంధీ ,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ పి.జే.పి.సి. చటర్జీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి, న్యాయం వంటి విలువలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సత్యా గ్రహం, సహాయ నిరాకరణ, స్వదేశీ వంటి ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి వేర్వేరు సందర్భాల్లో దేశానికి నాయకత్వం వహించినప్పటికీ, నిజాయితీ, క్రమశిక్షణ, దేశ సేవ, ప్రజా సంక్షేమం వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరించి చూపారని కమాండెంట్ పేర్కొన్నారు. వారి జీవితం, ఆలోచనలు, దేశానికి చేసిన సేవలు నేటి యువతకు, ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజు, అధికారులు పాల్గొన్నారు

## బెల్టు షాపుల మూసివేతకు అంకిరెడ్డిపల్లె గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త**



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో బెల్టు షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది.అక్టోబర్ 2న గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రాగుల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దల సమక్షంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ అక్రమ బెల్టు షాపుల వల్ల మహిళల భద్రతకు, కుటుంబాల ఆర్థిక పరిస్థితికి, యువత భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతోందని, బెల్టు షాపులు మూసివేస్తే గ్రామంలో తాగుడు సమస్యకు అడ్డుకట్ట పడి ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. అంకిరెడ్డిపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు.తీర్మానాన్ని ఉల్లంఘించి అక్రమంగా మద్యం విక్రయిస్తే రూ.10 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. బెల్టు షాపులు నిర్వహిం చకుండా ప్రజలు, యువత, మహిళా సంఘాలు సహకరించాలని



## స్వచ్ఛ సిరిసిల్లే మనందరి లక్ష్యం

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి

**సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త**

గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సిరిసిల్లను పూర్తి స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక నిమజ్జన స్థలాల వద్ద ప్రత్యేక శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పరిశుభ్రత అనేది ఒక్క మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ సహకరించినప్పుడే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యమవుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తడి, పొడి, శానిటరీ వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు.అనంతరం కమిషనర్ ఎండీ ఖదీర్ పాషా మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్లు ఎర్రం వెంకట్రాజ్యం, మామిడాల మహేష్, బుర్ర నారాయణగౌడ్, కూర భాగ్యలక్ష్మి, మెరుగు మంజుల, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సోహెల్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు తొలగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

**తుంగతుర్తి. అక్టోబర్ 2. ప్రభాత వార్త**

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను తొలగించాలని గ్రామస్థులు శుక్రవారం గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రశాంత వాతావరణానికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ మేరకు గ్రామంలోని వివిధ యూత్ క్లబ్ ల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు కలిసి సర్పంచ్ కు వినతిపత్రం అందించారు. బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల సంక్షేమం, గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

## రక్షక బట నిలయములో స్వచ్ఛ కార్యక్రమం

**ముస్తాబాద్ ప్రభాతవార్త**




దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య మంత్రిగా, ప్రధానమంత్రిగా25 సంవత్సరాల సుదీర్ఘమైన స్వార్థరహిత ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని,కేంద్ర, రాష్ట్ర పార్టీపిలుపు మేరకు సేవాసంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల పోలీసు స్టేషన్ లో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్లక్రాంతి పిలుపులో భాగంగా బీజేపీ ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ పట్టణంలో బృహత్తర శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల అధ్యక్షులు సొల్లక్రాంతి స్వయంగా చేతిలో చీపురు పట్టి శుభ్రంచేసి, కార్యకర్తలకు,ప్రజలకు సేవా స్ఫూర్తిని చాటారు.ఈ సందర్భంగా సొల్ల క్రాంతి మాట్లాడుతూ అధికారం అంటే హోదా కాదు అదొక బాధ్యత అని ప్రధాని నరేంద్ర మోదీ గత 25 ఏళ్లుగా నిరూపిస్తున్నారు. సమాజంలోని ప్రతి వ్యవస్థను,ప్రతి కార్యాలయాన్ని పరిశుభ్రంగా,పారదర్శకంగా ఉంచుకోవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన బహుమతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లాకౌన్సిల్ మెంబర్ అంజగౌడ్,ప్రధాన కార్యదర్శి గోపి,మహేశ్వరి,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,కోలా కృష్ణా,వార్డు సభ్యులు మార్గాల వేణుగోపాల్,బాధనరేష్, శక్తి కేంద్ర ఇంచార్జీలు వరి వెంకటేష్,చిగురు వెంకన్న, కటకం మహేష్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు,యాదగిరి, వినయ్,హరీష్, నరసింహులు, కట్ల అజయ్, మహంకాళి అజయ్, మండల బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..



**తంగళ్లపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్లపల్లి మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలిచిన గొప్ప పథకం కల్యాణ లక్ష్మి అని, కేసీఆర్ పాలనలోనే పేదలకు నిజమైన సంక్షేమం అందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ బండిదేవదాస్,కోడూరు భాస్కర్,సర్పంచ్ ప్రేమ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ వడగల మానస రాజు,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్,నాయకులు అబ్బాడి అనిల్ రెడ్డి, కడారి నవీన్ రెడ్డి,దేవేందర్, కృష్ణ,అమర్ రావ్,కందుకూరి రామ గౌడ్,రాములు, శ్రీకాంత్ రావు,పూసపల్లి సరస్వతి,కోడం సంధ్యారాణి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మహాత్ముల అడుగుజాడల్లో నడవాలి

### నేర ప్రవృత్తి, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే తత్వాన్ని విడనాడాలి.

### - జిల్లా ఎస్పీ కె. నరసింహ.




**సూర్యాపేట, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, ధర్మం అనే మార్గాలను అనుసరించి దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఏకతాటిపై నడిపించారని, దేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని అన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి లాల్ బహ దూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్న ఎస్పీ..జై జవాన్-జై కిసాన్ నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశాభివృద్ధిలో రైతుల ప్రాధాన్యతను చాటి చెప్పారని తెలిపారు. దేశ రక్షణ, వ్యవసాయ రంగాల అభివృద్ధికి శాస్త్రి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజానికి ఇబ్బందులు కలిగించే నేర ప్రవృత్తిని, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే తత్వాన్ని విడనాడి ప్రతి ఒక్కరూ మంచి వ్యక్తిత్వంతో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ డీఎస్పీ నరసింహాచారి, ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్‌కుమార్, జానయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, క్లోజ్ టీం ఇన్‌స్పెక్టర్ నవీన్, సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, రవాణా ఆర్ఎస్ఐ సురేశ్, ఎస్ఐలు సాయిరాం, అన్వర్, అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్‌తో పాటు ఆర్మ్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల నరసింహులు శత జయంతి వేడుకలు

**తిరుమలగిరి అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, తన వాదన పటిమ తో కోర్టుల చేత తెలంగాణ టైగర్ గా ఖ్యాతికెక్కిన నల్ల నరసింహులు శత జయంతి ఉత్సవాలను శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విస్మారు దేశ ముఖ్ ల ఆగడాలను తన సమయస్ఫూర్తితో అరికట్టి బలహీన వర్గాల కొరకు వీరోచిత పోరాటం చేసిన ఆయన ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు తుమ్మ చంద్రమోళి,చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరి బ్రహ్మం, సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు,జీఎంపీస్ జిల్లా అధ్యక్షులు కడెం మల్లయ్య, పత్తెపురం యాదగిరి,పద్మశాలి సంఘం నాయకులు మూడ వెంకన్న, ఏల్లే మల్లయ్య,మద్దూరి గోవర్ధన్, వంగరి సోమకృష్ణ, వంగరి సోమయ్య, మిరియాల యాదగిరి, గుండెటి కృష్ణమూర్తి,మూడ నాగరాజు, దుస్స వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.గాంధీజీ అహింస,సత్యాగ్రహ మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు.అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు.గ్రామాల అభివృద్ధి,ప్రజల సమస్యలు,చేపట్టాల్సిన పనులపై గ్రామసభల్లో చర్చించారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, మండల,

## ఇండియన్ రెడ్‌క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సిరిసిల్ల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

### ఘనంగా సన్మానించిన తుంగూర్

### సర్పంచ్ రాజగోపాల్ రావు, గ్రామ ప్రముఖులు



**బీర్‌పూర్ ప్రభాత వార్త.** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్, ఖితెలంగాణ రిపోర్టర్‌ఖి ఎడిటర్ సిరిసిల్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాలలోని ఆయన స్వగృహంలో బీర్‌పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తుంగూర్ గ్రామ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, తుంగూర్ ఉపసర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యుడు బండారి తిరుపతి, గ్రామ పెద్దలు అర్షకోట రమేష్ బాబు, బీర్‌పూర్ మండల వార్తా పత్రిక పాత్రికేయులు ఆడెపు వెంకటేష్, అర్షకోట అరుణ్ కుమార్ లు శ్రీనివాస్ గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగూర్ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు మరియు గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ.. సమాజ సేవలో నిరంతరం ముందుండే సిరిసిల్ల శ్రీనివాస్ రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీకి ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. బాధితులకు రక్తం అందించడం, విపత్తుల వేళ సహాయక చర్యలు చేపట్టడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి మానవతా కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ సొసైటీ కీలక పాత్ర పోషిస్తోందని, శ్రీనివాస్ నాయకత్వంలో ఈ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అనంతరం సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన అవగాహన, వైద్య సహాయం, ప్రథమ చికిత్స శిక్షణ వంటి సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేస్తానని తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి జగిత్యాల ప్రెస్ క్లబ్ కృషి

### ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు

### రూ.57 వేల ఆర్థిక సాయం



**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త :** జర్నలిస్టుల సంక్షేమానికి జగిత్యాల ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.జర్నలిస్టు కష్టాల్లో ఉంటే తామున్నామంటూ జగిత్యాల ప్రెస్ క్లబ్ టి యు డబ్లు జే (ఐ జె యు) అండగా నిలిచింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న నాగరాజుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు అందజేసిన రూ.57,100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు.. మెరుగైన వైద్యం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవడం, మనందరి బాధ్యతని అందులో భాగంగానే నాగరాజుకు ఈరోజు ఆర్థిక సాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం జగిత్యాల ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ తోటి జర్నలిస్టు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జర్నలిస్టు లు అందరూ ఒక్కటిగా స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ కందుకూరు శశిధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యుడు ఎల్ల క్రాంతికుమార్ లు పాల్గొన్నారు. నాగరాజుకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని వారు ఆకాంక్షించారు.

## బస్సులో మరిచిపోయిన రూ.80 వేల నగదును ప్రయాణికుడికి అప్పగింత

### జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



ప్రయాణికుడి పట్ల మానవత్వం, బాధ్యతాయుత సేవకు జగిత్యాల బస్‌స్టేషన్ సిబ్బంది నిదర్శనంగా నిలిచారు. బస్సులో మరిచిపోయిన రూ.80 వేల నగదు, సెల్‌ఫోన్, మనీ పర్స్‌తో పాటు ఇతర వస్తువులను శ్రమించి గుర్తించి సదరు ప్రయాణికుడికి సురక్షితంగా అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. సిరిమల్లె ప్రవీణ్ అనే ప్రయాణికుడు వరంగల్ బస్‌స్టేషన్ నుంచి డీలక్స్ బస్సులో ప్రయాణిస్తూ హుజురాబాద్ బస్‌స్టేషన్‌లో వాష్ రూమ్‌కు వెళ్లాడు. తిరిగి వచ్చేలోపే బస్సు అక్కడి నుంచి బయలుదేరింది. దీంతో తన బ్యాగులో రూ.80,000 నగదు, సెల్‌ఫోన్, మనీ పర్స్‌తో పాటు బస్సు టికెట్ కూడా ఉండిపోయినట్లు గుర్తించిన ప్రవీణ్ ఆందోళనకు గురయ్యాడు.తన వద్ద టికెట్ లేకపోవడంతో ఏ డిపోకు చెందిన డీలక్స్ బస్సులో ప్రయాణించాడో స్పష్టంగా తెలియకపోయినా, హుజురాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే డీలక్స్ బస్సు అని జగిత్యాల బస్‌స్టేషన్‌కు సమాచారం అందించాడు. వెంటనే డిపో మేనేజర్ ఎన్. రమేష్ అనుమతితో జగిత్యాల బస్‌స్టేషన్ సిబ్బంది అప్రమత్తమయ్యారు.ప్రయాణికుడు తెలిపిన వివరాల ఆధారంగా జగిత్యాల బస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి డీలక్స్ బస్సును సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పలుమార్లు ప్రయత్నించిన అనంతరం చివరకు ఒక డీలక్స్ బస్సులో ప్రవీణ్ తెలిపిన బ్యాగ్, అందులోని నగదు, సెల్‌ఫోన్, మనీ పర్స్ తదితర వస్తువులు లభించాయి.వస్తువులు లభించిన వెంటనే సిబ్బంది ప్రయాణికుడికి సమాచారం అందించి, అతని సమక్షంలో బ్యాగులోని వస్తువుల వివరాలను వీడియోలో నమోదు చేశారు. అనంతరం ప్రవీణ్‌కు రూ.80,000 నగదు, సెల్‌ఫోన్, మనీ పర్స్, బ్యాగ్‌తో పాటు అందులోని ఇతర వస్తువులను సురక్షితంగా అప్పగించారు.తన విలువైన వస్తువులు తిరిగి లభించడంతో ప్రవీణ్ కళ్లల్లో ఆనందభాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా జగిత్యాల బస్‌స్టేషన్ డిపో మేనేజర్ ఎన్. రమేష్‌తో పాటు మొత్తం సిబ్బంది చేసిన చక్కటి టీమ్‌వర్క్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల సేవలో జగిత్యాల బస్‌స్టేషన్ సిబ్బంది చూపిన బాధ్యతాయుత వైఖరిపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## సీపీఐ(ఎం)లో చేరిన ప్రముఖ న్యాయవాది కె. ఉమా మహేష్

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త.** విద్యార్థి నాయకుడిగా, దళిత బహుజన ఉద్యమకారుడిగా, న్యాయవాదిగా ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందించే ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా ఇంచార్జి లెల్లెల బాలకృష్ణ పార్టీ కండువా కప్పి ఉమా మహేష్‌ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ అనగారిన ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకులపై ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కోవడానికి, కార్మికుల సమస్యలపై, ప్రజా ఉద్యమాల్లో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు.ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం మరింతగా పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నట్లు ఉమా మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సి.ఐ.టి.యూ జిల్లా అధ్యక్షురాలు ఇందూరి సులోచన పాల్గొన్నారు.




## గోనే కాపు రైతు సంఘం ఆధ్వర్యంలో మహానాయకులకు ఘన నివాళి

### జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో గోనే కాపు రైతు సంఘం ఆధ్వర్యం లో మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు, రైతు సంఘం సభ్యులు శాంతి కాముకుడు గాంధీజీ,జై జవాన్ జై కిసాన్ నినాదంతో దేశానికి స్వాతంత్రినిచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి సేవలను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు లింగ రెడ్డి,పాల డైరీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు రాజి రెడ్డి, కోశాధికారి తిరుపతి రెడ్డి,యూత్ నాయకులు అమరేందర్ రెడ్డిలతో పాటు సంఘ సభ్యులు భీమ్ రెడ్డి,జగన్,రాంరెడ్డి,మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి,గ్రామస్తులు,సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల పక్షోత్సవాలు

### జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల పక్షోత్సవాలను అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి , మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్ ప్రారంభించారు. శుక్రవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ ఉ త్సవాల్లో మొదటగా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతులను నిర్వహించి నివాళుర్పించారు.అనంతరం వృద్ధుల హక్కులు, సంరక్షణ కోసం పాటు పడుతామని వివిధ సంఘాల ప్రతినిధులచే ప్రతిజ్ఞ చేయించారు.వయో వృద్ధుల చట్టం పుస్తకాలను, సూచనల బోర్డులను సీనియర్ సిటిజెన్స్ సంఘాల, పాల్గొన్న యువజన, మహిళా సంఘాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, అశోక్ రావు, ఎం. డి. యా కూబ్, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, కార్యదర్శి సింగం గంగాధర్, ఉమ్మడి జిల్లా యువజన సంఘాల జేఏ సీ అధ్యక్షులు దొనూరి భూమా చారి, మహిళా సంఘాల జేఏ సీ జిల్లా అధ్యక్షురాలు గంగమ్ జలజ, వివిధ మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**కోతిరాంపూర్ లో విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు**

**అర్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

.కరీంనగర్,ప్రభాతవార్త

:అహింసను ఆయుధంగా...సత్యమే మార్గంగా కోట్లాదిమంది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గొప్ప మహనీయులు మహాత్మాగాంధీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నగరంలోని కోతిరాంపూర్ వద్ద ఆయన విగ్రహానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, పలువురు కార్పోరేటర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నినాధాలు చేస్తూ...దేశ స్వాతంత్రం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చేసిన సేవలు



ఆదర్శనీయమన్నారు. సత్యం, అహింస, సహనం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను ఆచరించి వాటి శక్తిని ప్రపంచానికి చాటిన గాంధీ జీవితం యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చంపారన్ సత్యగ్రహం, బ్రిటిష్ వస్తువులు, సహాయ నిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం లాంటి ఎన్నో పోరాటాలు దేశానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి కార్పోరేటర్లు, వైశ్యసంఘ నాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

**.బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్**

.కరీంనగర్, ప్రభాతవార్త :

సత్యాగ్రహాన్ని ఆయుధంగా చేసుకొని అహింసా మార్గంలో పోరాడి కోట్లాడి భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలు,సిద్ధాంతాలు, కార్యాచరణను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు.మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ చేసిన కృషి, ఆయన అనుసరించిన అహింసా సిద్ధాంతం, సత్యాగ్రహ ఉద్యమం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి యువత తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్



యూసుఫ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఐలందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యం.

సూర్యచంద్రులు ఉన్నంత వరకు గాంధీ పేరు చిరస్మరణీయం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కార్ఖానా గడ్డ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

కరీంనగర్, ప్రభాతవార్త

:జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని కార్ఖానా గడ్డ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ముఖ్య అతిథిగా హాజరై, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,తదితరులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జాతిపిత పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా ప్రజలందరి తరఫున జాతిపితకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము. మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్యోద్యమంలో సత్యం, అహింస అనే రెండు మార్గాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంపై ఎన్నో సంవత్సరాలు పోరాడారు. విదేశాల్లో బారిస్టర్ చదువుకొని అక్కడ జాత్యహంకారానికి వ్యతిరేకంగా పోరాడి, అదే స్ఫూర్తితో భారతదేశానికి తిరిగి వచ్చి ఖినా దేశంలో నా దేశ ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందేలా చూస్తానుఖి అని చెప్పి దేశ ప్రజలందరినీ ఏకతాటిపైకి నడిపించి, ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన ఘనత మహాత్మా గాంధీ ది.



చంపారన్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమం గానీ..ఇలా అనేక పోరాటాలకు నాయకత్వం వహించి చివరికి 1947 ఆగస్టు 15న ఈ దేశానికి స్వాతంత్రం రావడానికి మహాత్మా గాంధీ దే ముఖ్య కారణం. కానీ నేడు మహాత్మా గాంధీని వ్యతిరేకించే, మహాత్మా గాంధీని అతి దారుణంగా చంపిన గాడ్సే వారసులు ఈ దేశాన్ని పరిపాలించడం చాలా దురదృష్టకరం, మహాత్మా గాంధీ ఆనవాళ్లు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నవారి కళలు ఫలించవని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు, భూమి ఆకాశం ఉన్నంత వరకు మహాత్మా గాంధీ పేరు దేశ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటుందని తెలియజేస్తూ... మరొకసారి జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పురుమల్ల శ్రీనివాస్,కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి, వరాల నరసింగం, మల్లికార్జున రాజేందర్, గడ్డం విలాస్ రెడ్డి, కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, పురం రాజేష్, లింగంపల్లి బాబు,కర్ర రాజశేఖర్ వెన్న రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట ఇంకుడు గుంత నిర్మించుకోవాలి..

**మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచల కిషన్ రావు..**

మానకొండూర్,ప్రభాతవార్త

: ప్రజలు ఇంటింటా ఇంకుడు గుంత, పంటకు ఫారం ఫండ్ నిర్మించుకోవాలని మానకొండూరు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. శుక్రవారం మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో వికసిప్ గ్రామీణ ప్లానింగ్ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలినినో ప్రభావం దృష్ట్యా రాబోయే రోజుల్లో నీటి వృధా చేయకుండా ప్రతి ఇంట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని పేద ప్రజలకు వందరోజుల పని దినాలు కల్పించాలని



తెలిపారు. గ్రామంలోని పలు అభివృద్ధి సమస్యలపై తీర్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, వార్డు సభ్యులు కృష్ణవేణి, స్వరూప, ప్రభాకర్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సంతోషిని, టీఏ సత్యానంద్, ఎఫ్ ఎ ధర్మేందర్, వివో అధ్యక్షురాలు వనిత, సీఏలు అరుణ, అనిత, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు పద్మ, పద్మజ, మహిళలు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

**గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: సీపీ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్ ఐ జానిమియా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీకి నివాళులర్పించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కొత్తపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త)



కరీంనగర్ నగర కార్పొరేషన్ పరిధి కొత్తపల్లి లోని 17,18 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ఆచరించి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 17 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ 18 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ అర్బన్ డీసీసీ కార్గదర్శి గున్నాల రమేష్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దుబ్బసి కుమార్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యస్వదా రాజు కుమార్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జేరిపోతుల వాసు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మ ప్రతాప్ రెడ్డి సంగేమ్ మునిందర్ కూతటి శ్రీనివాస్ రాపర్తి రాజు గుర్రం అభిషేక్ గుండా శ్రీకాంత్ సూర్యప్రకాష్ గున్నాల కార్తీక్ నల్ల సంతోష్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కొంపల్లి సతీష్ కు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



ఉత్తమ కళా పురస్కార్ అవార్డ్స్-2026లో జర్నలిస్ట్ కొంపెల్లి సతీష్‌కు "ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు" లభించింది. తిమ్మాపూర్ మండలం పొలంపల్లికి చెందిన సతీష్ జర్నలిజం రంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు,ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, సామాజిక అంశాలపై నిరంతరం వార్తా కథనాలు అందించడంలో సతీష్ చేసిన కృషిని అవార్డు కమిటీ ప్రశంసించింది. ఈ సందర్భంగా సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలపై పని చేస్తానని సతీష్ పేర్కొన్నారు.

# హుజురాబాద్ సబ్ జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని గురువారం హుజురాబాద్ సబ్ జైలులో గాంధీ జయంతి వేడుకలతో పాటు ఖిఖైదీల సంక్షేమ దినోత్సవాన్నిఖి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి కె. కిరణ్ కుమార్ విచ్చేశారు. ముందుగా మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ముద్దాయిలను ఉద్దేశించి ప్రత్యేకంగా ప్రసంగించారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస మార్గాలను స్ఫూర్తిగా తీసుకొని, ఖైదీలు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అనంతరం జైలు




ప్రాంగణంలో ఖైదీల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

## జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే)

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరక్ష్య వైఖరిని నిరసిస్తూ హుజూరాబాద్‌లో పాత్రికేయులు కదం తొక్కారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టారు. అనంతరం తమ ఆరు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్ నరేందర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే) అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ మాట్లాడుతూ... ఇటీవల బెంగళూరులో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగంలోని సమస్యల పరిష్కారానికి తక్షణమే ఖినూతన మీడియా కమిషన్ఖి ఏర్పాటు చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దయిన చట్టాల స్థానంలో తిరిగి వారి హక్కులను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ భద్రత, వేతనాల కోసం కొత్త వేజ్ బోర్డును ప్రకటించడంతో పాటు, గతంలో నిలిపివేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే మంజూరు చేయాలని స్పష్టం



చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి....రాష్ట్ర ప్రభుత్వం సైతం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నాయకులు గుర్తు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వర్కింగ్ జర్నలిస్టులకు కూడా పూర్తిస్థాయి నగదు రహిత (క్యాష్‌లెస్) హెల్త్ కార్డులు అందజేసి, అండగా నిలవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడుతూ, జర్నలిస్టుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వాలు వెంటనే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ, మండల పరిధిలోని వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు చెందిన రిపోర్టర్లు, మీడియా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజూరాబాద్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

### అడుగడుగునా ఘన నివాళులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో అంబరాన్నంటాయి. అధికారిక సంస్థలు మొదలుకొని రాజకీయ పార్టీల కార్యాలయాల వరకు ఎక్కడ చూసినా బాపూజీ స్మరణతో పట్టణం మార్మోగింది. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ బి. కిషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోసీ క్యాంపు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్ముడి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గాంధీజీ కలలుగన్న ఖిగ్రామ స్వరాజ్యంఖి, ఖిరామరాజ్యంఖి సాధన దిశగా అడుగులు వేయాల్సిన బాధ్యత నేటితరం నాయకులపై ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, స్థానిక ప్రముఖులు పోలు వినయ్,



ప్రతాప రాజు తదితరులు పాలుపంచుకున్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో...మరోవైపు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనూ గాంధీ జయంతి వేడుకలను నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల తిరుపతిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు..

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్, గూడెపు సారంగపాణిలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజల ఉద్యమంగా మార్చి సామాన్యుడు కూడా శక్తి ఉందని నిరూపించిన గొప్ప నాయకుడు గాంధీ వారు వెల్లడించారు. భారతదేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ మానవ చరిత్రలో అమరుడైన మహాత్మా గాంధీజి ఆయన శరీరం మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు మన జీవితాలకు వెలుగులు చూపుతున్నాయన్నారు. సత్యం, అహింస, త్యాగం... ఈ మూడు ఆయుధాలతోనే గాంధీజీ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్నారు. హింసకు హింసతో కాదు ప్రేమతో సమాధానం చెప్పాలి అనే సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి గాంధీజి అని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజల ఉద్యమంగా మార్చి, సామాన్యుడికి కూడా శక్తి ఉందని నిరూపించారు. గాంధీజీ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు.. ఆయన ఒక మహానుభావుడు, మార్గదర్శి.. స్వదేశీ, స్వచ్ఛత, సమానత్వం,



గ్రామ స్వరాజ్యం వంటి భావనలతో సమాజాన్ని బలపరిచే ప్రయత్నం చేశారు. "మీరే మార్పు అవ్వాలి" అనే ఆయన మాటలు నేటికీ మనకు మార్గదర్శకం.. మనం గాంధీజీని స్మరించుకోవడం అంటే అహింస మార్గాన్ని అనుసరించడం, సమాజంలో న్యాయం కోసం నిలబడటం.. ఇవే ఆయనకు మనం ఇవ్వగల నిజమైన నివాళి అని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎక్కేటి సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గూడెపు ఓదెలు, గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి వీరారెడ్డి, బండి మల్లయ్య, బైరెడ్డి కొండారెడ్డి, మిట్ట మోహన్ రావు, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, నాయకులు ఆరే రమేష్ రెడ్డి, గుండారపు సాయికుమార్, గైకోటి రాజు, జక్కు కుమారస్వామి, పైడిపల్లి దేవేందర్, భోగం పృథ్వీరాజ్, ధార నరేష్, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, తెడ్ల గట్టయ్య, కందాల చిరంజీవి, ఉప్పుల ఆయిల్ రెడ్డి, ఎండి రఫీ, కందాల రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



## హుజూరాబాద్‌లో ఆటో చోరీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



స్థానిక హుజూరాబాద్ బస్ స్టాండ్ వద్ద సెప్టెంబర్ 28న ఆటో చోరీకి గురైంది. ఓ గుర్తు తెలియని వ్యక్తి బస్టాండ్ వద్ద ఉన్న ఆటోను అపహరించి, అక్కడి నుంచి ఉడాయించాడు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు ప్రజల సహాయం కోరుతున్నారు. ఈ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని ఎవరైనా గుర్తించినా, అతనికి సంబంధించిన ఆచూకీ, చిరునామా వివరాలు తెలిసినా వెంటనే హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడి పట్టించేలా ఖచ్చితమైన సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని పోలీసులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఆర్టీసీ బస్సులు ఆపాలని శాలపల్లిలో రాస్తారోకో



**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి ఇందిరానగర్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని నిరసిస్తూ గ్రామస్థులు హుజూరాబాద్ జమ్మికుంట ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వందలాది బస్సులు ఈ మార్గంలో వెళ్తున్నా తమ గ్రామంలో ఆపకపోవడంతో విద్యార్థులు, కూలీలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హుజూరాబాద్ డిపో మేనేజర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ అశోక్, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలలో ఐదు పథకాలు సాధించిన ఏసిపి ని సన్మానించిన సీఐ...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన పోలీస్ క్రీడలలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి టేబుల్ టెన్నిస్,బాడ్మింటన్ క్రీడలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఐదు పథకాలు నాలుగు గోల్డ్ మెడల్స్,ఒక సిల్వర్ మెడల్ సాధించారు. సందర్భంగా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, పోలీస్ సిబ్బంది శుక్రవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏసీపీ మాధవి ని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ హుజురాబాద్ ఏసిపి మాధవి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు బంగారు పతకాలు ఒక వెండి పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్‌కు రూ.8 కోట్లు!

### సోలార్ ప్లాంట్‌తో ఉపాధి .. కార్పొరేటర్ రజిని రవి వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** లింగాపూర్ అభివృద్ధిపై రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి తెలిపారు. డివిజన్‌లోని లింగాపూర్, హౌసింగ్‌బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు శివారులో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని పేర్కొన్నారు.29వ డివిజన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ రజిని రవి దంపతులు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. లింగాపూర్, హౌసింగ్‌బోర్డు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీలు ఉంటాయని, అనంతరం ప్రజలందరూ తనకు సమానమేనని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పేర్కొన్నట్లు కార్పొరేటర్ తెలిపారు. 29వ డివిజన్‌తోపాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీలకు అతీతంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.లింగాపూర్ అభివృద్ధికి సుమారు రూ.8 కోట్ల నిధులు



కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని కార్పొరేటర్ వెల్లడించారు. ఈ నిధులతో ప్రాంతంలోని అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టి లింగాపూర్‌ను మెరుగైన మౌలిక వసతులతో తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని తెలిపారు. 29వ డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే చెప్పినట్లు పేర్కొన్నారు.లింగాపూర్ శివారులో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారని రజిని రవి అన్నారు. ప్లాంట్ ఏర్పాటుతో స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. అభివృద్ధి పనులతోపాటు ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే స్పందనపై 29వ డివిజన్ ప్రజల తరఫున రజిని రవి కృతజ్ఞతలు తెలిపారు.



# దళితులపై దాడులు సహించం..

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** దళితులపై దాడులను సహించేది లేదని, బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ అన్నారు. సుల్తానాబాద్ మండలానికి చెందిన దళిత యువకుడు చిలుక ఉదయ్‌పై జరిగిన దాడి ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కరీంనగర్‌లోని పల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉదయ్‌ను శివాజీ, కరీంనగర్ కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పరామర్శించారు. దాడి జరిగిన తీరును బాధితుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీఐని కలిసి ఘటన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ.. ఘటనలో కొంతమంది నిందితులను ఇప్పటికే అరెస్టు చేసినప్పటికీ, దాడికి పాల్పడిన మిగతా వారిని కూడా త్వరగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్‌కుమార్, ఎనగందుల ఎల్లయ్య, మల్క భాగ్యలక్ష్మి, దాసరి వెంకటేష్, కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్, దాసరి పూర్ణచందర్, ఈర్ల ప్రశాంత్, పొలం వేణు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాల పరిరక్షణకు పిలుపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గాన్ని, మత సామరస్యాన్ని నేటి తరాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి సీపీఐ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు గాంధీజీ అహింసా మార్గంలో ప్రజలను సమీకరించారని సదానందం పేర్కొన్నారు. మతాల మధ్య విద్వేషాలకు తావులేకుండా సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను రాజకీయాలకు అతీతంగా ప్రజలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మ్యాపింగ్ లేదనే కారణంతో దళితులు, గిరిజనులు, క్రైస్తవులు, మైనారిటీల ఓట్లను తొలగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, కార్పొరేటర్ మార్కపురి సూర్య, నాయకులు తొడుపునూరి రమేష్‌కుమార్, శనిగరపు చంద్రశేఖర్, కరీం, పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేష్, నూకల మొండి, జగన్, జగదీశ్వర్, సిర్ర మైసయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# పనుల గుర్తింపునకు గ్రామసభ

### 375 రకాల పనులకు అవకాశంరైతుల అవసరాలకు ప్రాధాన్యం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు ఆకెనపల్లి గ్రామసభలో కార్యాచరణపై చర్చించారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గురువారం సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. వి.బి.జి. రాంజీ ద్వారా చేపట్టగల పనులపై గ్రామస్థులకు వివరించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పనులను గుర్తించి చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వి.బి.జి. రాంజీ ద్వారా సుమారు 375 రకాల పనులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రహదారులు, కుంటలు, చెరువుల మరమ్మతులు, తోటలకు సంబంధించిన పనులు, డ్రైనేజీలు, సోక్‌పిట్లు, ఇంకుడు గుంతలు తదితర పనులు చేపట్టవచ్చన్నారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు గ్రామంలో ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామ అవసరాలను గుర్తించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ ఐలవేణి అనసూర్య, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పులేటి పవన్, అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా, సీఏ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం లోని గోపరపల్లె గ్రామంలో గత పాలకవర్గం హయాంలో చేపట్టిన పల్లె ప్రగతి, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో రోడ్డుపై వాహనాలను నిలిపి నిరసన వ్యక్తం చేశారు వీరి పెండింగ్ బిల్లులు ముందుగా చెల్లించాలని నూతన పాలకవర్గం తీర్మానం చేశారని.పెండింగ్ బిల్లుల సమస్యను పలుమార్లు ఎంపీడీవో అనిల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తే వారు స్పందించి గ్రామపంచాయతీలో డబ్బులు జమ అయిన వెంటనే వీరి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రస్తుత కార్యదర్శి నాగరాజుకు చెప్పారని బిల్లుల చెల్లింపుల్లో కార్యదర్శి జాప్యం చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపిస్తూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్క మల్లారెడ్డి, జంగా శ్రీనివాస్, జంగా నరసింహారెడ్డి, మాడుగుల జైపాల్ రెడ్డి, గణేష్, జంగా కొమురయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



## పత్తి మిల్లు వ్యర్థాల దహనంతో

# దట్టమైన పొగ, దుర్వాసన

### స్థానిక గ్రామస్తులు, రైతులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి శివారులో పత్తి నూనె మిల్లు వ్యర్థాలను రహదారి పక్కనే పడేసి బహిరంగంగా దహనం చేస్తున్నారని గ్రామస్తులు, రైతులు పేర్కొన్నారు. ప్రధాన మార్గం పక్కన వ్యర్థాలను కుప్పలుగా పోసి నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుని తీవ్ర దుర్వాసన వ్యాపించిందని తెలిపారు. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై చెత్తను కాల్చడం వల్ల ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని గ్రామస్తులు వెల్లడించారు. గాలి వీయడం వల్ల పొగ చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించి, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు శ్వాస సంబంధిత సమస్యల బారిన పడే ముప్పు ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలు కాలిపోవడం ద్వారా వెలువడుతున్న బూడిద సమీప పొలాల్లోని పంటలపై పడుతోందని రైతులు వాపోయారు. దీనివల్ల పంటలు దెబ్బతినే అవకాశం ఉండటంతో పాటు నేల స్వభావం, సారం కూడా క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణాన్ని, ప్రజా ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ వ్యర్థాల దహనాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అధికారులతో విచారణ జరిపించాలని కోరుతున్నారు. రోడ్డు పక్కన వ్యర్థాలను వేయడం, వాటిని కాల్చడం వంటి చర్యలను అరికట్టి, ప్రజల ప్రాణాలను, రైతుల పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాఘవపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఉత్సాహంగా జూనియర్ ఖోఖో ఎంపికలు

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా జూనియర్ ఖోఖో బాలురు, బాలికల సెలక్షన్స్ ట్రయల్స్‌ను రాఘవపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. శుక్రవారం డాక్టర్ వేల్పుల కుమార్ ఆధ్వర్యంలో ఈ సెలక్షన్స్ కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల హెడ్మాస్టర్ హనుమంతు, రాఘవపూర్ సర్పంచ్ తాటిచెట్టి చామంతిశ్రీకాంత్, పీఈటీ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఆటల్లో నైపుణ్యం చాటి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సుమారు 250 మంది బాలబాలికలు ఈ ఖోఖో సెలక్షన్లలో పోటీపడ్డారు. ఇక్కడ ఎంపికయిన విద్యార్థులు ఈనెల 15, 16, 17 తేదీలలో సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల కుమార్ తెలిపారు. ఈ క్రీడా ట్రయల్స్ నిర్వహణలో డి. ప్రసాద్ (పీడీ), ఉప సర్పంచ్ కే. వినోద్, రాఘవపూర్ పాఠశాల పీడీ సీహెచ్. శైలజ, సంధ్యారాణి, ఎండీ జావిద్, మధుకర్, దుర్గ ప్రసాద్, ఎండీ షఫీ, అంజలి, శ్రీనివాస్, రాజబాబు, తిరుపతి, శశి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు నిర్మాణ సామగ్రి

### హాస్టల్ ఆవరణలోనే సెంట్రింగ్ రేకులు, కట్టెలు

### రెండు నెలలుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు

### విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నా పట్టించుకోని వైనం

### విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పట్టణవాసుల డిమాండ్



**చొప్పదండి, ప్రభాతవార్త:** ప్రభుత్వ హాస్టల్ స్థలంలో ప్రైవేటు భవన నిర్మాణ సామగ్రిని నిల్వ ఉంచి నిర్మాణ పనులు చేపడుతున్న వ్యవహారం చొప్పదండి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవన స్థలంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవన సముదాయానికి చెందిన స్థలాన్ని ప్రైవేటు భవన నిర్మాణానికి వినియోగించుకుంటున్నారని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు.హాస్టల్ ఆవరణలోనే ప్రైవేటు భవన నిర్మాణానికి సంబంధించిన సెంట్రింగ్ రేకులు, కట్టెలు, ఇతర నిర్మాణ సామగ్రిని ఉంచినట్లు తెలుస్తోంది. ఈ సామగ్రిని ప్రభుత్వ స్థలంలోనే నిల్వ ఉంచి దాదాపు రెండు నెలలకు పైగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

#### విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం

ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో విద్యార్థులు వసతి ఉంటున్న నేపథ్యంలో నిర్మాణ సామగ్రి నిల్వ, నిర్మాణ పనుల వల్ల వారికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పట్టణవాసులు పేర్కొంటున్నారు. నిర్మాణ పనుల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో విద్యార్థుల భద్రతపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందంటున్నారు. హాస్టల్ పరిధిలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉన్నప్పటికీ, ఇంతకాలంగా ఈ వ్యవహారం కొనసాగుతున్నా చర్యలు లేకపోవడం పట్ల వారు ప్రశ్నిస్తున్నారు.

#### ప్రభుత్వ స్థలం ఎలా వినియోగించుకుంటారు?

ప్రభుత్వానికి చెందిన హాస్టల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తి తన భవన నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవడానికి అనుమతి ఎవరు ఇచ్చారనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని ఇతరుల వ్యక్తిగత అవసరాలకు వినియోగించకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాల్సి ఉన్నా.. నిర్మాణ సామగ్రిని నెలల తరబడి అక్కడే ఉంచడం, పనులు కొనసాగించడం ఎలా సాధ్యమైందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

#### వార్డెన్ తీరుపై విమర్శలు

హాస్టల్‌లో విద్యార్థుల భద్రత, వసతి, పరిసరాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించాల్సిన వార్డెన్ ఈ వ్యవహారాన్ని ఎందుకు అడ్డుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణ పనుల కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ హాస్టల్ స్థలాన్ని ప్రైవేటు అవసరాలకు వినియోగించుకున్నట్లు వస్తున్న ఆరోపణలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వ స్థలాన్ని వినియోగించుకునేందుకు ఎవరి అనుమతి తీసుకున్నారు? ఇంతకాలం నిర్మాణ పనులు జరుగుతున్నా అధికారులు ఎందుకు స్పందించలేదు? అనే అంశాలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ స్థల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అలాగే విద్యార్థుల భద్రతకు ఎలాంటి ముప్పు లేకుండా హాస్టల్ పరిసరాల్లో ప్రైవేటు నిర్మాణ సామగ్రిని తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సహాయం



**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి మునిసిపాలిటీ పరిధి 10వ వార్డులో నివాసముంటున్న బోడిగ మల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా పేదవారు అయినందున కుటుంబ సభ్యులు రామకృష్ణ సేవాసమి తిని అంతిమ సంస్కారాల ఆర్థిక సహాయం కొరకు సంప్రదించగా దాత కత్తెర్ల రమేష్ సాయినాథ్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ స్పందించి అంతిమ సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం సేవా సమితి సభ్యులు పడకంటి కృష్ణ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, సేవాసమితి ప్రధాన సలహాదారు సత్సంగ్ వ్యవహారాల ఇంచార్జ్ ఉడుత శంకరయ్య పాల్గొన్నారు.

## విజిబిరామ్‌జి పనులతో గ్రామాల అభివృద్ధి



**మల్యాల, ప్రభాతవార్త** వీజిబీరామ్‌జి ఉపాధి పనులతో గ్రామాల అభివృద్ధి చెందుతాయని డిఆర్‌డిఓ రఘు వరన్ అన్నారు, మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామపంచాయతీ లో గాంధీ జయంతి సందర్భంగా జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను సభలో తీర్మానం చేపట్టారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ మల్లేశం, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కిరీటి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు వార్డు సభ్యులు పాల్గొన్నారు,

## శాశ్వత విద్యుత్ స్తంభాల ఏర్పాటు...



**రామడుగు, ప్రభాతవార్త** రాబోయే బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఏర్పాట్ల లో బాగంగా టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నుండి గతం లో ఎన్నడూ లేని విధంగా శాశ్వతంగా స్థానిక సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ని చొప్పదండి రూట్ లో మ్యాడారం సత్తయ్య కట్టే మిషన్ నుండి అయ్యోరుకుంట చెరువు వరకు 20 పోల్స్ కరెంట్ లైన్, పరిమినెంట్ స్ట్రీట్ లైట్ లైన్ వేయడం జరిగింది.ఇందులకు గ్రామస్తులు మహిళలు ,సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గం వార్డు సభ్యులు, విద్యుత్ అధికారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్,ఉప సర్పంచ్ పెండోట రాజు, పాలకవర్గం, వార్డు సభ్యులు, విద్యుత్తు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు

## మాట నిలబెట్టుకున్న మేడిపల్లి సత్యం

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి,ప్రభాతవార్త:** మాట ఇవ్వడమే కాదు ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడమే తన మాటను జవదాటవేసే మనస్తత్వం లేని నిస్వార్థమైన నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంఅని చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం శాసనసభ ఎన్నికలకు ముందు తొగురు మామిడి కుంటకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్సారెస్పీ డి86 ప్రధాన కాలువపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానిక ప్రజలందరూ ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలతో కలిసి శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పరిశీలించి తప్పకుండా బ్రిడ్జిని మంజూరి చేయించి, నిధులను కూడా మంజూరి చేయించడమే కాక నిర్మాణం పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. హామీలు ఇవ్వడమే అంతటితో మరవడమే నేడు చేసే ప్రజా ప్రతినిధుల తీరుకు భిన్నంగా అతి ప్రధాన సమస్యను పల్లె ప్రజల పక్షాన తీర్చిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు



**మల్యాల, ప్రభాతవార్త:** సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమాల భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బిజెపి శ్రేణులు ఆస్పత్రి ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను శ్రమదానం తో తొలగించారు, ఆస్పత్రి లో రోగులకు స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు, కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు నుల్గొండ సురేష్, గుండేటి గంగారం, పరశురాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## టెన్త్, ఇంటర్ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పెంపు

మల్యాల ,ప్రభాతవార్త; తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 202627 విద్యా సంవత్సరానికి గాను అభ్యర్థుల ప్రవేశాలకు గాను ఈనెల 12 వరకు గడువు పొడిగించినట్లు మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు తెలిపారు, వివిధ కారణాలతో టెన్త్ ఇంటర్మీడియట్ కు దూరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,

చొప్పదండి వార్త





## సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్

**చొప్పదండి,ప్రభాతవార్త:** బిజెపి ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చొప్పదండి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచి, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్య కరమైన సమాజానికి పునాది అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ బాధ్యతగా భావించాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని అందుకే దేశమంతాటా నిర్వహించాలని ఎన్నడో పిలుపునిచ్చారని అన్నారు. ఈ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవ చేయడంతో పాటు, పరిసరాల పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్, యువమోర్చ జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, నాయకులు జిట్ట కుమార్, బత్తిని ప్రశాంత్, తోట కోటేష్, దొంతీసారపు సంపత్, గొల్ల గట్టయ్య, ఎడ్ల సురేష్ ,గుర్రం సమర్ రెడ్డి, కాయిత సాయికృష్ణ, మడిపల్లి రాజు, గుండె వెంకటేష్, కోటగిరి ప్రశాంత్, గంగు సంపత్, కొత్తూరి అశోక్, అమరగొండ తిరుపతి, దుశాంత్ రెడ్డి, ఏగుర్ల అంజయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి శాంతి అహింస ద్వారా స్వాతంత్రం తెచ్చిన మహోన్నత వ్యక్తి గాంధీ

### చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

**చొప్పదండి,ప్రభాతవార్త:** దేశానికి సత్యం ఆహింస శాంతి మార్గాల ద్వారా స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్ప మహానుభావులు జాతిపిత గాంధీ అని చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు మహాత్మా గాంధీ 157 వ జయంతి పురస్కరించుకొని చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలవేసి మున్సిపల్ వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కమిషనర్ కీర్తి నాగరాజులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు గాంధీజీ సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో.. చొప్పదండి మండల ఆర్య వైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, ఆడెపు ప్రకాష్, ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నాయకులు కటకం భూమయ్య, కొల్లూరి ఆనందం, తొడు పునూరి సత్యనారాయణ, బోనగిరి చంద్రశేఖర్, పెద్ది గోపికృష్ణ, తోడుపునూరి రాములు, పెద్ది లక్ష్మీకాంతం, తొడుపునూరి లక్ష్మయ్య, కాసం శ్రీనివాస్, ఆవునూరి సత్యనారాయణ, కొల్లూరి జితేందర్, సూర ఆనందం, కటకం మల్లికార్జున్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# రైతన్నకు (ఏఐ) సలహాలు

## భారత్ విస్తార్ యాప్ అందుబాటులోకి

ప్రభాత వార్త కోనరావుపేట

మానవ మేధస్సుతో పోటీ పడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వ్యవసాయ రంగంలో రంగ ప్రవేశం చేసింది. యాంత్రీకరణగా మారిన వ్యవసాయని మరింత అధునిక వంతలు తొక్కిస్తూ సాంకేతికంగా( ఏఐ) ని ఉపయోగించుకొని కేంద్ర ప్రభుత్వం రైతన్నలకు భారత్ విస్తార్ యాప్ అందించింది. యాప్ ద్వారా కేవలం సలహాలు, సూచనలు మాత్రమే కాకుండ విత్తనాలు, సాగు పద్దతులు, చీడపీడల నివారణ, యాజమాన్య పద్ధతులు, ధర ఎక్కడ లభిస్తుంది. మార్కెట్ సౌకర్యాలు తదితర అంశా లపై సరైన అవగాహన కల్పిస్తుంది. కాగా నిర్వహణ, ఎరువులు, విస్తార్ యాప్ ముఖ చిత్రం కొనుగోలు. ఇతర అవసరాలకు రైతులు స్మార్ట్ ఫోన్ఉప యోగిస్తున్నారు. ప్రస్తుతం విస్తార్య అప్ రైత న్నలు సెల్ ఫోన్ మరింతఉపయోగకరంగా తీర్చిదిద్దుకొనే అవకాశం కలిగింది. ప్రాంతీయ భాషలో యాప్ సేవలు లభ్యమవు తడడం వారికి మరింత అనుకూలంగా మారింది. యాప్ సేవలు ఇలా..రైతన్న తన పాలంలో నిలబడి తన పంటకు ఆశించిన బీడపీడ. తెగులు ఫోటో తీసి పంపిన వెంటనే రోగమేమిటి? ఏ మందు వాడాలి ఎంత మోతాదులో వాడాలి? తదితర వివరాలు క్షణాల్లో అందిస్తుంది. రైతు తాను సాగుచేసే పంట వివరాలు అందిస్తే మేలైన విత్తనాలు ఎక్కడ లభిస్తాయి. ఎంత విత్తనం అవనరం అనే




వివరాలందిస్తుంది. పంట దిగుబడి చేతికందిన తర్వాత ఏ మార్కెట్లో అమ్మితే లాబాలు వస్తాయో తెలియచేస్తుంది. ఏ కాలంలో ఏ వంట సాగు చేయాలో వాతావరణ పరిస్థితులు అంచనా వేసి నిర్ణయిస్తుంది. ఈదురు గాలులు, భారీ వర్షాలు, వడగండ్లు తదితర వాతావరణ సూచనలు అందించి పంట నష్టం కాకుండా కాపాడుతుంది. భూసార వంతమైన నేలలున్న జిల్లాలో ప్రధా నంగా పత్తి, వరి, మొక్క జొన్న, కంది పంటలతో పాటు వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ విస్తార్ యాప్ వినియోగించుకుంటే అధిక ప్రయోజనం పొందే అవకాశముంటుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

# బోయిని పల్లిలో కుక్కల బెడద

## పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

## చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

కుక్కలను పట్టించామని వేలాది రూపాయలు ఖర్చు చేసిన ప్రయోజనం శూన్యం రాజన్న బోయిని పల్లి మండల కేంద్రంలో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రతంగా మారుతుంది గ్రామంలోని ప్రజలు వివిధ పనులపై పై బయటకు వెళ్లాలంటే కుక్కలబెడదతో బెంబేలెత్తుతున్నారు గతంలో కుక్కలను పట్టించామని వేల రూపాయల ఖర్చు చేశారు అయినా



ప్రయోజనం మాత్రం శూన్యంగా మారింది ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి కుక్కల బెడద నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# కబడ్డీ క్రీడాకారులకు ఘన స్వాగతం

## వేములవాడలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

## క్రీడాకారులకు పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ ఆహ్వానం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలం మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులను పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతించారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కబడ్డీ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటుండటంతో వేములవాడలో క్రీడా సందడి నెలకొంది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను



ప్రోత్సహించేందుకు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించడం, వారికి అవసరమైన సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. క్రీడల్లో రాణించే యువతకు ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తరలివచ్చిన క్రీడాకారులకు వేములవాడ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో గాంధీ జయంతి ఘనం

## గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సండే సరి సౌజన్య మల్లికార్జున్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్యం, అహింస అనే సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్రం సాధించిపెట్టిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు గ్రామసభలు కీలక వేదికలని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని గాంధీజీ నమ్మారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా బొల్లారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీటి



వనరుల పరిరక్షణ, పారిశుధ్యం, పచ్చదనం పెంపుపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గాంధీజీ ఆశయాలను పాటించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.గ్రామసభ ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

వేములవాడ వార్త





# అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ఎడపల్లి అంజయ్య

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ఎడపల్లి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కన్నం సురేష్ ప్రధాన కార్యదర్శిగా కన్నం రాజు. కోశాధికారిగా పొత్తూరి సురేష్ బాబు కార్యవర్గ సభ్యులుగా గడ్డం హరీష్ సందరగిరి లచ్చయ్య ఎడపల్లి బాబు సందరగిరి నర్సయ్య కన్నం కిషన్ ఎడపల్లి పోచమ్మల్లయ్య ఎడపల్లి రాజు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎడపల్లి అంజయ్య మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# పశు వైద్యాధికారి లేక పశు పోషకుల అవస్థలు




## పట్టించుకోని పై స్థాయి అధికారులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిని పల్లి మండల కేంద్రంలో ని ప్రభుత్వ పశు వైద్యశాలలో పూర్తిస్థాయిలో వైద్యాధికారి లేకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇక్కడ గతంలో పనిచేసిన అధికారి సెలవుల్లో వెళ్లిపోవడంతో ఇదే మండలం వేరే చోట పని చేసే పనిచేసే వారికి ఇంచార్జ్ ఇచ్చారు మూగజీవాలకు ఏదైనా అత్యవసర పరిస్థితిలో వైద్యశాలకు వెళ్తే అక్కడ ఎప్పుడు చూసినా తాళం వేసి ఉండడంతో పశు పోషకులు చేసేది ఏమీ లేక తిరిగి వెళ్ళిపోతున్నారు పశువులకు ఏ చిన్న వ్యాధి సోకిన ఇదే అదనగా భావించిన కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఫీజుల పేరిట వేల రూపాయలు వసూలు ఇప్పటికైనా చేస్తున్నారు పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల పశువులకు ప్రాణం నష్టం వాటిలే అవకాశం ఉందని మండలంలోని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత పై స్థాయి అధికారులు స్పందించి బోయిని పల్లి మండలకేంద్రంలోని వైద్యశాలలో శాశ్వత వైద్య అధికారిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

చందుర్తి: ప్రభాత వార్త



చందుర్తి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాసెట్టి భాస్కర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బాసెట్టి భాస్కర్. రాచకొండ సత్యనారాయణ. ఇరుకుల్ల సురేష్. చేపూరి రాజు. గజవాడ మహేష్. దొంతుల అశోక్. కొత్త గణేష్. దేబ్బెటి చంద్రమోళి. దెబ్బటి కిషన్. రవీందర్.సామ రాజేశం.గంప రత్నాకర్.దెబ్బటి వెంకటేశం. బండారి యాదగిరి. దెబ్బటి శ్రీనివాస్.రాజేశం సంఘ సభ్యులు పాల్గొన్నారు,

# ముత్తారంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:**

అహింసతో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానీయుడు జాతిపిత మహాత్మ గాంధీ అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజి చూపిన సత్యం, అహింస మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి



యాదగిరిరావు, ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్

**మంథని ప్రభాతవార్త:**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం మంథనిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంకరి కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, జర్నలిస్టు కుటుంబాలకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, మంథని ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి నిధులు



కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు బస్సు పాస్ పాస్ సౌకర్యం తో పాటు టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని, సీనియర్ సిటిజన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జర్నలిస్ట్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు మరో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, సీనియర్ జర్నలిస్టు కొమురోజు చంద్రమోహన్, లక్కాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ ఆర్ ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో ఖాన్సాయిపేట, భట్ పల్లి గ్రామాల్లో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని



ఎఫ్ఆర్ఓ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్ పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్ తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్ ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

### మాజీ ఎంపీపీ, గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమోళి

**ముత్తారం, ప్రభాతవార్త:**

తలసేమియా చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని మాజీ ఎంపీపీ, గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమోళి పిలుపునిచ్చారు. శుక్రవారం ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో రజిత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రజిత ఫౌండేషన్ ఆర్గనైజర్ మొగిలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చల్లూరి రాజు కుమార్,



వార్డు సభ్యులు మదాసి శ్రీకాంత్, భాషవేనా ఈధాలు, గ్రామస్తులు బర్ల కొమురయ్య, వేణు, నరేష్, శంకర్, పుల్లూరి బాపు, ప్రవీణ్ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపిన ఇనుముల దంపతులు

**మంథని ప్రభాతవార్త:**

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి 29 ఏండ్లకే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయినప్పటి నుండి నేటికీ 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్య నారాయణ దంపతులు కలసి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఇనుముల సతీష్ మాట్లాడుతూ 1999లో అజాత శత్రువు, మాజీ స్పీకర్ స్వర్గీయ డి. శ్రీపాద రావు మరణాంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన శ్రీధర్ బాబు 29 ఏండ్లకే 1999 సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్టోబర్ 6వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సమీప టిడిపి అభ్యర్థి స్వర్గీయ చందుపట్ల రాంరెడ్డి పై 15 వేలకు పైగా ఓట్ల మెజారిటీ



తో మొదటి సారి విజయం సాధించారు. అప్పటి నుండి తన 56 ఏండ్లలో 5 సార్లు మంథని ఎమ్మెల్యేగా రెండు సార్లు రాష్ట్ర మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టారన్నారు. ఈ మేరకు రాజకీయ జీవితంలోకి అడుగిడీ,మొదటిసారి పొందిన చారిత్రక విజయానికి అక్టోబర్ 6వ తేదీకి విజయవంతంగా 27 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలిపినట్లు ఆయన తెలిపారు , రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని అయన కోరారు.

మంథని వార్త



## పలు బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత

**రామగిరి ప్రభాతవార్త**

సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ , లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబలకు శుక్రవారం నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం ద్వారా చేయూనందించారు.కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల బాపూజీ నగర్ లో నివసించే రాదారపు పుల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు మరియు 2000/ ల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గుండారం గ్రామపంచాయతి పరిధిలో నివసించే బిజిగిరి నది కుమారుడు బిజిగిరి సంజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు దండె తిరుపతి, కుక్క హరిప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, శ్రీకృష్ణ పరమాత్మ భక్తులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు

**ముత్తారం, ప్రభాతవార్త:**

మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో ముత్తారం మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, సర్పంచ్ రాపల్లి రాజయ్య అన్నారు ముత్తారం మండలం దరియాపూర్‌లో నూతన సబ్ స్టేషన్ పనులను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త**



రామగిరి మండలంలోని భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..గాంధీజీ చూపిన సత్యం, అహింస, ఐక్యత మార్గాల్లో మనమంతా నడుద్దాం.దేశ నిర్మాణంలో కార్మికుల శ్రమ ఎంతో కీలకం మన హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగుతూ, ప్రతి కార్మికుడి గౌరవం భద్రత కోసం కలిసి పని చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, వెంగళ రాములు, తన్నీరు విష్ణువర్ధన్, గాదే సారయ్య, బనుక అంజయ్య, పిల్లలమర్రి సంతోష్, ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా ఏలేశ్వరం గౌరీ శంకర్

**బుగ్గారం ప్రభాతవార్త**

బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల నల్ల పోచమ్మ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున నిర్వహించిన సమావేశంలో బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఐ జె యూ అనుబంధ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మొగిలిసుదన్, మండల అధ్యక్షులు ఏలేశ్వరం గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శిగా నక్క చంద్రమోళి, ఉపాధ్యక్షులుగా కట్ట రాజేందర్, కండ్లె తిరుపతి సహాయ కార్యదర్శులుగా ముత్యాల సురేష్, కోసరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఎండి అబ్దుల్ రెహమాన్, కోశాధికారిగా బుక ప్రవీణ్ కుమార్, సలహాదారులుగా సీనియర్ జర్నలిస్ట్ చుక్కా గంగారెడ్డి, వోజ్జల రమేష్, ఆర్తి శ్రీకాంత్, చినముల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా కల్లెం నాగేష్, పల్లెర్ల భూమయ్య, పల్లెర్ల వంశీ, చుక్క విశాల్ లను ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన



కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ వృత్తి గౌరవాన్ని కాపాడాలని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు అధికారులకు వారధి గా ఉంటూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని బాధ్యతాయుతంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసి, సభ్యులందరి సహకారంతో ఐక్యతగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం మండలానికి చెందిన జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### బీంరాజుపల్లిలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు తీర్మానం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో, వైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కేజీబీవీ పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాఘవపట్నంలో గాంధీజీ విగ్రహం వద్ద ,మండలం లోని పలు గ్రామ పంచాయతీల లో జయంతి వేడుకలు నిర్వహించారు.మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించడమే లక్ష్యంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామపంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల ప్రారంభంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ ఆవరణలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని కోరారు. పంచాయతీ కార్యాలయంలో బాత్రూం లు లేకపోవడంతో గ్రామసభలు, సమావేశాల సమయంలో ప్రజలు, వార్డు సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్టాండ్ ఆవరణలోని సౌచాలయం వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో డ్రైనేజీపై కప్పు లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు.ప్రమాదాల నివారణకు డ్రైనేజీపై మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఎస్సీ కాలనీలోని స్మశానవాటిక వద్ద



నీరు, విద్యుత్ దీపాల సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల నీరజ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంగా దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్లాస్టిక్ రహిత గ్రామంగా భీమ్రాజుపల్లి పర్యావరణ పరిరక్షణలో భాగంగా భీమ్రాజుపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్‌ను వినియోగించిన వారికి రూ.5 వేల జరిమానా విధించేలా తీర్మానించారు. బాల్యవివాహాల నిరోధానికి కూడా గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.భీమ్రాజుపల్లి గ్రామ ముఖచిత్రాన్ని, ముఖ్య కూడళ్లను ప్రతిబింబించేలా సర్పంచ్ భర్త గంగాచారి రూపొందించిన చిత్రపటం గ్రామసభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది.కార్యక్రమాల్లో ఎంపీడీవో రవీందర్‌రావు,సర్పంచులు దాసరి తిరుపతి గౌడ్,కాసారపు భవాని అరవింద్‌గౌడ్, శ్రీలత గంగాచారి,జెల్ల అఖిల అనిల్,ఉపసర్పంచులు గురిజేల బుచ్చిరెడ్డి, బొమ్మెన రాజమ్మ,శిరవేణి రవి, ఎనగందుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్,పంచాయతీ కార్యదర్శి రాజు,వార్డు సభ్యులు ,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

**ధర్మపురి, ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో గాంధీ జయంతి వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, పరిశుభ్రత, ప్రజాసేవకు గాంధీజీ ఇచ్చిన ప్రాధాన్యత నేటి సమాజానికి ఆదర్శమన్నారు. ధర్మపురిని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ




కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,పట్టణ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పిన్న శ్రీనివాస్,సాయిని శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఆవోప సన్మానం

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి మండల ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోప) ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ముగ్గురు ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూరగాయల చంద్రశేఖర్, జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దొంతుల శ్రీధర్, ధర్మపురి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగమళ్ల శ్రీహితను సత్కరించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజ నిర్మాణంలో వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆవోప ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో



ఆవోప అధ్యక్షులు రంగ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు జక్కు రవీందర్, ఆర్థిక కార్యదర్శి అక్కనపెల్లి శ్రీనివాస్,మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సాయిని శ్రీనివాస్,పిన్న శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ ,వైశ్య సంఘం నాయకులు గుణిశెట్టి రవీందర్,జొన్నల విజయ్,చెట్ల మహేష్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట పంచాయతీలో స్వచ్ఛతా అవగాహన, గ్రామసభ

**ప్రభాత వార్త కోనరావుపేట**

కోనరావుపేట గ్రామపంచాయతీలో గురువారం స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మస్కూరి కాశీరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు స్వచ్ఛత ఆవశ్యకతపై వివరించారు.అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జింక రేవతి కర్ణాకర్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి సాయి ఏ ఈఓ రమేష్ గ్రామపంచాయతీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## ధర్మారంలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**ఎండపల్లి ప్రభాతవార్త**

ధర్మారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జైన రాజమోళి, జైన రాజేశం, ఎలగందుల అశోక్, జైన చందు, యాంసాని రమేష్, జైన రాజు, అవ్వ మహేష్, చెన్న భూమన్న, జైన ఈశ్వర్, గుంత భాస్కర్, తాటిపల్లి వంశీకృష్ణ, గుంత కృష్ణ, కొల్లూరు కిషోర్, మల్యాల శ్రీనివాస్, బొద్దుకూరి సత్యనారాయణ, బీరెల్లి రామ్మోహన్, ఈగం ప్రసాద్, కొత్త చంద్రయ్య, వజనపెల్లి శ్రీనివాస్, మల్యాల సత్యనారాయణ, ద్రాక్షపెల్లి సంతోష్, కటకం రాజ శ్రీనివాస్, తాటిపెల్లి శ్రీనివాస్, వెంకటేశం, వార్డు మెంబర్ సాయి గణేష్, నరేంద్ర, రమేష్, అరవపెల్లి రవి, ఎస్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు శ్రీవిద్య ఎంపిక



### సన్మానించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**బుగ్గారం ప్రభాతవార్త**

బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన గజ్జెల శ్రీ విద్య 70వ ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైంది. ఇటీవల నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ విద్య రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆమెను ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సర్పంచ్ పంచిత ధర్మరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. శ్రీ విద్య రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రభాతవార్త, పెగడపల్లి:**

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రారంభించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాలను అప్పటి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పులంచ లక్ష్మణ్, బొమ్మన స్వామి, కౌసెట్టి వీరేశం, నగావత్ తిరుపతి నాయక్, కుంటాల శ్రీనివాస్, సంజీవరెడ్డి, మడిగల తిరుపతి, దావుల దేవయ్య, రంగు ప్రభాకర్, బోగల లక్ష్మీనారాయణ, ఎడుమాకల పద్మ, తడకమట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరిస్తూ సేవలందించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.. పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరిస్తూ, గాంధేయ స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, సత్యం, అహింసా మార్గాల్లో నడిచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సహనం, ధర్మం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. మహాత్మా గాంధీ ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, గాంధేయ స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రజలకు న్యాయం, భద్రత, సేవలను అందించడంలో నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ



నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆరఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ ఎస్ ఐలు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యులు వినోద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తేనే విజయం

### కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తేనే జీవితంలో విజయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని, అయితే గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ మట్టితో కోటిలింగాల తయారీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని జీఎం కాలనీలోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో కాశీ నుంచి తీసుకొచ్చిన పవిత్ర మట్టితో కోటిలింగాల తయారీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టితో శివలింగాలను తయారు చేశారు. పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ దేవాలయాల్లో కోటిలింగాల తయారీ కోసం కాశీ నుంచి మట్టిని తీసుకొచ్చి పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సామూహికంగా శివలింగాలను తయారు చేయడం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. మహిళా భక్తులు, శివభక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, కమిటీ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న, శోభ, విజయలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.



## జాతిపిత బాపూజీ.. జీవితం యావత్తు భారతావనికి.. దిక్సూచి

### ఇప్పుడున్నది.. ఇటలీ గాంధీ కుటుంబం.. కేంద్ర మంత్రి బండి సంజయ్

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:** యావత్తు భారతావనితో పాటు ప్రపంచ దేశాలకు ఆహింసావాదిగా, జాతిపితగా.. ఆయన జీవితాన్ని దారబోసి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన మహానీయుని 157వ జన్మదినం జాతికి శుభదినమని, గొప్ప పర్వదినమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొనియాడారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్‌లో మహాత్మగాంధీ విగ్రహానికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, మున్సిపల్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేషం, మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి, మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లిఖార్జునస్వామి, జిల్లా కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు భాస్కర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లెంకలపల్లి శరత్‌కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందరాజు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుండి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ దేశానికి మొట్టమొదటి హిందూత్వవాదిఅని, ఆయన జీవించినంత కాలం చివరి గడియల్లో సైతం హే రామ్.. జై శ్రీరాం అంటూ ప్రాణాలు వదిలారని, ఆ గాంధీ సిద్ధాంతాలను నేటి ఇటీలియన్ కాంగ్రెస్ గాంధీ కుటుంబం ఏ మాత్రం ఆచారించకుండా ఆయన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి స్వార్థపూరిత రాజకీయాలకు పాల్పడడంతో 30 రాష్ట్రాలతో ఉన్న భారతదేశంలో నాలుగు రాష్ట్రాలకే పరిమితయ్యారని కేంద్ర మంత్రి బండి సంజయ్ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి గాంధీ జన్మదినం సందర్భంగా అట్టడగువర్గాల ప్రజలకు ఎదైన మహోన్నత కార్యక్రమం చేపడుతారోనని ఎదురుచూసిన రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొండిచేయి చూపించి గాంధీ ఆశయాలను తుంగలో తొక్కారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేసారు. నేటి యువతరం ఆయన ఆశయాలను కడదాక తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి చేపట్టబోయే సంపూర్ణ నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, అయిత యుగేందర్, బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కంకణాల సురేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు రాజేష్ ఠాకూర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు, రమేష్ యాదవ్, మండల పార్టీ నాయకులు సంపెల్లి సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్, పూదరి రేణుక శివకుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది వందలాది మంది పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో వెలగని సీలింగ్ లైట్లు

### ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగ యువత

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి గ్రంథాలయంలో సీలింగ్ లైట్లు వెలగకపోవడంతో పాఠకులకు చదివింది సరిపడా వెలుతురు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పోలీస్, బ్యాంకింగ్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతీ యువకులు ప్రిపేర్ అవుతున్నారు. చొప్పదండి లైబ్రరీకి చొప్పదండి మండలం తో పాటు జూలపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి కూడా రెగ్యులర్ గా వస్తు ఉదయం నుంచి రాత్రి వరకు లైబ్రరీలోనే ఉంటూ చదువుకుంటున్నారు. లైబ్రరీలో సీలింగ్ లైట్లు రాకపోవడంతో హాల్ మధ్యలో చదువుకునేవారు లైటింగ్ సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పాఠకులు లైబ్రరీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించబడం లేదన్నారు. జిల్లా అధికారులు చొరవ చూపి లైటింగ్ వ్యవస్థ సరి చేయగలరని నిరుద్యోగ యువతి యువకులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న 52వ జూనియర్ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలకు సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థిని డి. ప్రియ ఎదర్శిని ఎంపికైంది. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, మేనేజర్ శివ వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,సతీష్, జ్యోతి పాల్గొన్నారు



## జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి

### స్కిల్స్ పెంచుకొని, చదువు నేర్చుకుని సత్ప్రవర్తనతో సమాజంలోకి రావాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :** జైలు జీవితం మార్పునకు వేదిక కావాలని..గతం గురించి ఆలోచించకుండా ఇక్కడున్న సౌకర్యాలతో స్కిల్స్ పెంచుకుంటూ, చదువు నేర్చుకుంటూ బయటకు వెళ్లిన తర్వాత మంచి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఉండేలా బాటలు వేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ..ఖైదీలకు సూచించారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జైలు సిబ్బంది.. ఖైదీల సంక్షేమం, నైపుణ్యాలు పెంచేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలు, పెట్రోల్ బంకు, అప్రెంటిషిప్ ద్వారా కల్పిస్తున్న ఉపాధి, వసతి, కౌన్సెలింగ్, వైద్య సౌకర్యాలు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఖైదీల కుటుంబ సభ్యుల్లో అనారోగ్యం బారిన పడితే అవసరమైన వైద్యసాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఖైదీల సంక్షేమం కోసం జైలు వెల్ఫేర్ సొసైటీ తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జైలు జీవితం ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ సత్యం, అహింస అనే ఆయుధాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. జైలు అంటే శిక్షించే స్థలం కాదని.. ఖైదీలను సంస్కరించే ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## గాంధీజీ సిద్ధాంతాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం..

ప్రభాత వార్త కోనరావుపేట

మహాత్మా గాంధీ సిద్ధాంతాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మానక సత్యం అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ. మహాత్మా గాంధీజీ ప్రబోధించిన సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి ఉన్నత విలువలే దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మూలస్తంభాలుగా నిలిచాయని కొనియాడారు. గాంధీజీ చూపిన శాంతియుత మార్గం కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ నిత్య మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజల హక్కుల పరిరక్షణే



ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, ప్రతీ ఒక్కరూ గాంధీజీ ఆశయ సాధనకు పునరంకితం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ సర్పంచ్ మస్కూరి కాశీరాం మార్కెట్ డైరెక్టర్లు లింబయ్య. ప్రభాకర్ అజీమ్ పాష గ్రామ శాఖ అధ్యక్షులు ముదాం ప్రదీప్ మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రాజన్న అన్నదాన ట్రస్టుకు లక్ష 10 వేల విరాళం..

.వేములవాడ ప్రభాతవార్త



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నప్రసాద ట్రస్టుకు హైదరాబాద్ గోనాపూర్‌కు చెందిన కె. జలంధర్ రెడ్డి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో పీఆర్వో శ్రీనివాస్ కు విరాళాన్ని అందించారు. అనంతరం భీమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేషవస్త్రాలు, ప్రసాదాలతో దాతను సత్కరించారు.

## గ్రామీణ క్రీడాకారులకు అండగా ప్రభుత్వం

### యువత క్రీడల వైపు అడుగులు వేయాలి.

.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

.వేములవాడ ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 52వ రాష్ట్రస్థాయి బాలుర, 36వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలను శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి ఆయన ప్రారంభించారు.రాజన్న సన్నిధిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆది శ్రీనివాస్ ఒలింపిక్ జెండాను ఆవిష్కరించి టార్చ్ ర్యాలీలో పాల్గొన్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 68 జట్లకు చెందిన 1,300 మందికి పైగా క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, పీఈటీలు, పీడీలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే పోటీలకు క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.యువత విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఆది



శ్రీనివాస్ సూచించారు. సీఎం కప్ ద్వారా 42 రకాల క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వేములవాడ ప్రాంతానికి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి గ్రామీణ క్రీడలతో ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. గత ఏడాది రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఈసారి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే వారికి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోటీల విజయవంతానికి సహకరిస్తున్న కబడ్డీ అసోసియేషన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులకు అభినందనలు తెలిపారు.

## పోలీసుల విధులకు కలిగించిన వ్యక్తి అరెస్ట్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన పంధుల సునీల్ వయస్సు 28 సంవత్సరాలు, కోదురుపాక గ్రామం, బోయినపల్లి మండలంను బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. నిందితుడు ఆకారణముగా 112 డయల్ కు పదేపదే కాల్స్ చేయడం తో పోలీసులు అక్కడికి వెళ్లి ఆకారణముగా ఎందుకు పదేపదే (112 డయల్) కు కాల్స్ చేస్తున్నావ్ అని ప్రశ్నించినందుకు వారిని అధికారిక విధులకు ఆటంకం కలిగించినాడు. ఈ ఘటనపై హెడ్ కానిస్టేబుల్ ఖీరీ. షౌకత్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచినట్లు బోయినపల్లి ఎస్.ఐ. ఎన్. రమాకాంత్ తెలిపారు.

## తడగొండలో ఘనంగా గాంధీ జయంతి జల్ అర్పణ్ దివాస్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినపల్లిమండల కేంద్రమైన తడగొండ గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు.సభలో ప్రధానంగా చర్చించిన అంశాలు వీబి జీ రాంజీ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్ జీ పథకం కింద గ్రామంలో గుర్తించిన అభివృద్ధి పనులపై చర్చించారు. మొదటి గ్రామ సభలో ప్రతిపాదించిన పనులను ఈ సభలో ఫైనల్ చేసి ఆమోదం తెలిపారు.జల్ అర్పణ్ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ ఉమారాణి, ఏఈ ఈ అభిషేక్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. పథకం కింద బోర్ల చుట్టూ రీఛార్జ్ గుంతలు, పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం 100!! రాయితీ ఇస్తుందని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు, కార్యదర్శి సుమలత,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కోఆప్షన్ హైమద్ హుస్సేన్, అగ్రికల్చర్ విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లి లో గాంధీ జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ సన్నీల్ల కవిత అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణం లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి చత్రునాయక్ ఎంపీడీఓ రాంమోహన్ చారి, ఎంపీఓ కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి జగదీశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతు మహాత్మా గాంధీ ఆశయాలు, అహింసా మార్గం, సత్యాగ్రహం, స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సమానత్వం అనే మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీ రామ్ జీ పథకం గురించి వివరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, గ్రామీణ ప్రజల జీవనోపాధి, అభివృద్ధి లక్ష్యాల గురించి వివరించారు. ఈ పథకానికి సంబంధించిన నిబంధనలు, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దీనితో పాటు గ్రామాలలో బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాలబాలికల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే



సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సూచించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్యవివాహాలు జరిపించడం, ప్రోత్సహించడం లేదా అందుకు సహకరించడం చట్టరీత్యా నేరమని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నిల్ల కవిత, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్, మంద శ్రీనివాస్, మానస సురేష్ అన్నవేణి శ్రీనివాస్ పాక్స్ డైరెక్టర్ పరుశరాములు పంచాయతీ కార్యదర్శి సంపత్ ఏ ఈ ఓ సతీష్ యువజన నాయకులు ప్రశాంత్ సతీష్ యాదవ్ మధుగౌడ్ రాజయ్య ఎల్లయ్య రాజు రమేష్ శంకర్ మహిళలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు బాధితుల రెండవ రోజు రిలే నిరాహార దీక్ష

### సిపిఐ, బీజేపీ నాయకుల మద్దతు

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండల కేంద్రం లో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు బాధితుల రిలే నిరాహార దీక్ష శుక్రవారం రెండవ రోజు విజయవంతంగా ముగిసినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భం గా వారు మట్లాడుతూ తమ ప్రాణాలు పోయినా ఫరవాలేదు అని, కచ్చితంగా తమకు న్యాయం జరిగే వరకు దీక్ష విరమించేది లేదని, కచ్చితమైన హామీ, భరోసా మంత్రి, కలెక్టర్ ఇవ్వాలని అంటున్నారు. రెండవ రోజు దీక్షకు సిపిఐ, బీజేపీ నాయకులు చాడ వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అందె స్వామి, పోలోజు సంతోష్, పొన్నం శ్రీనివాస్ తదితరులు శిబిరం వద్ద మద్దతు తెలిపి మీ న్యాయమైన శాంతి యూత దీక్షకు మద్దతు తో బాటు మీకు న్యాయం జరిగే వరకు మీతో కలిసి పోరాటం చేయటానికి సిద్ధంగా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు. రెండవ రోజు దీక్షలో బుర్ర సమ్మయ్య, ఉల్లెంగుల శ్రీకాంత్, కాశరాజు ఆంజనేయులు, గుర్రం తిరుపతి, బుర్ర సతీష్, రమేష్, పాశం సంపత్, గుగ్గిళ్ల వేణు మాధవ్, ఉల్లెంగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి సందర్భంగా గాంధీజం ప్రచారం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన స్వర్గం శ్రీశైలం శుక్రవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ చౌరస్తాలో సత్యం దైవ స్వరూపం సత్యమే మనల్ని కాపాడుతుందని అహింసతోనే అన్ని సాధించవచ్చు అని గ్రామంలోని యువతీ యువకులకు గ్రామ ప్రజలకు గాంధీజయం గురించి చెబుతూ కరపత్రాలు పంచాడు ఈ కార్యక్రమంలో ఎడపల్లి రాజేశం స్వామి లక్ష్మణ్ తదితరులున్నారు.

## రక్తదానం ఒక సామాజిక బాధ్యత

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త**

:స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పిలుపునిచ్చారు. స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన రక్తదాతలకు, కార్యక్రమంలో పాల్గొని సహకరించిన సభ్యులకు లయన్స్ క్లబ్ కృతజ్ఞతలు తెలియజేసింది. సమాజ సేవలో భాగంగా ఇటువంటి మానవతా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, కోల అన్నారెడ్డి, సైనేని నరేందర్,



అలగండుల మునిందర్, ఐత సురజ్, బట్టు వినోద్, మెతుకు చైతన్య, ముక్క శరత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

### ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**.కరీంనగర్, కలెక్టరేట్ ప్రభాతవార్త :**

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్,కొయ్యడ చంద్ర శేఖర్ లు డిమాండ్ చేశారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పాలనాధికారి చిత్ర మిశ్ర కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పసులు పునరుద్ధరించాలని



డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర మాజీ ఉప అధ్యక్షులు అయిలు రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్,ఎండి షుకూర్,సంయుక్త కార్యదర్శి దాడి సంపత్ కోశాధికారి గాజుల వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి యూ.రవీందర్,సీనియర్ నాయకులు కే విజయందర్ రెడ్డి అనుబంధ కమిటీ ల రాష్ట్ర నాయకులు ఈద మధుకర్, ఎన్ మహేంద్రా చారి, జిల్లా కార్య వర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, కే గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, కే వేణు గోపాల్, బుర్ర తిరుపతి, కంకణాల రఘు,రేగుల నర్సింగం,సిరిసిల్ల అనిల్ కుమార్,బుర్ర పరుశురాం గౌడ్,బీసదానందం ,అజ్గర్ హుస్సేన్,ఎంఎ అసద్,వి సదానందం,శంకరపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కోజు రమేష్, జిల్లా అనుబంధ కమిటీల నాయకులు జక్కుల సుమ ,బి. సతీష్, లతో పాటు ప్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు

.తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రిలా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు.గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశమని సర్పంచ్ పేర్కొన్నారు.“సత్యం మాట్లాడాలి.. అహింసను పాటించాలి.. సమాజం కోసం సేవ చేయాలి” అనే ఆయన ఆలోచనలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకంటే దేశం, సమాజం, పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని గాంధీజీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిశుభ్రత, పచ్చదనం, సామాజిక ఐక్యత వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ అన్నారు. స్వచ్ఛమైన గ్రామం,



ఆరోగ్యకరమైన సమాజం, ఐక్యమైన ప్రజలు అనే లక్ష్యంతో రేణికుంట గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు,ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డుసభ్యులు బోయిని శంకరయ్య,బావండ్ల ప్రవీణ్, కొర్రి వంశీ,కుంభం లక్ష్మి ,గోనెల స్వప్న,బోయిని సంగీత సతీష్ తమ్మనవేని స్వప్నరాములు, మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ బావండ్ల రాజయ్య, అగ్రికల్చర్ ఏ.ఓ సురేందర్ ఏ.ఈ.ఓ శ్వేత సి.ఏ లు మేడిశెట్టి శ్రీధర్ చెక్కబండి శ్రీలత,ఆశ కార్యకర్తలు ఎలుక విజయలక్ష్మి ,శ్వేత, కర్ర అరుణ అంగన్వాడీ టీచర్స్ ల్యాగల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితుడికి కేంద్ర సహాయమంత్రి పరామర్శ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వేద పండితుడు గూడ జగదీశ్వర శర్మ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది.శుక్రవారం తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ వేద పండితుడి ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇదిలాఉండ గా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు మడుగూరి సమ్మిరెడ్డిని ఆయన పరామర్శించారు.హుజురాబాద్ డివిజన్ పర్యటనలో భాగంగా వీణ వంక మండల కేంద్రంలోని పూర్వ ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త ఐత రాంబాబు ఇంటిలో మంత్రి నేతలతో కలిసి టీ విందు స్వీకరించారు.

ఈ సందర్భంగా మండలములోని వివిధ గ్రామాల బిజెపి నేతలు,కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి,ఈ నెల 4న కరీంనగర్ కు కేంద్ర హోంమంత్రి వస్తున్నందున నేతలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరాడు.ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విజయ ,ఉపాధ్యాక్షుడు సంపత్ రావు,జమ్మికుంట నేతలు జీడి మల్లేష్,ఆకుల రాజేందర్,మండల నేతలు పెద్ది మళ్ళా రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్,ఆదిరెడ్డి, ఉడుత కుమార్,సర్పంచులు నల్లగొని సరోజన రాజారాం, కొలిపాక రజిత శ్రీనివాస్, సందీప్ సంధ్య,సారమ్మ సారయ్య, దాట్ల వీరస్వామి తో పాటు నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా మంత్రి రాక తో నేతలు,కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.

## చెస్ట్ ఫ్రీజర్‌ను అందించిన లయన్స్ క్లబ్



**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త**

:లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో జిల్లా జైలుకు 500 లీటర్ల చెస్ట్ ఫ్రీజర్‌ను శుక్రవారం విరాళంగా అందజేశారు. జైలు పరిధిలో ఆహార పదార్థాలను సురక్షితంగా, పరిశుభ్రంగా నిల్వ చేసేందుకు ఈ చెస్ట్ ఫ్రీజర్‌ను అందించారు. క్లబ్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్ పటేల్ మాట్లాడుతూ, సమాజంలోని అవసరాలను గుర్తించి ప్రజలకు, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్, కమిషనర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హాజరై లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, మేతుకు చైతన్య, బట్టు వినోద్, సింగమరాజు, రేగూరి రవీందర్, నాగమళ్ల వేణు మాధవ్, మేతుకు వంశీకృష్ణ, అలగండుల మునీందర్, ఐతా సూరజ్, కాదర్ల ప్రభాకర్, గారెపల్లి వేణుకుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రహిత గ్రామాలుగా చేయడమే ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ లక్ష్యం..




**.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తయారు చేయడమే ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ లక్ష్యం అని కమ్యూనిటీ సోషల్ వర్కర్ గాజంగి వీరస్వామి అన్నారు.శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని సైదాబాద్, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గ్రామ స్నర్పచ్ ల సహకారంతో గ్రామ ప్రజలతో ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ నుండి కమ్యూనిటీ సోషల్ వర్కర్ గాజంగి వీరాస్వామి తీర్మానం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైదాబాద్ గ్రామ సర్పంచ్ పుప్పాల రాజారామ్, బిజిగిరి షరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి వనజ రాజయ్య,ఉప సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి, వార్డు మెంబర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ ను సన్మానించిన కిసాన్ సెల్ చైర్మన్

**మంథని ప్రభాతవార్త:**



ఆర్టీసీలో సేవలు అందించి పదవి విరమణ పొందికన్నాల గ్రామానికి చెందిన ముస్కుల రమేష్ రెడ్డి ని శుక్రవారం జిల్లా కిసాన్ సెల్ చైర్మన్, మంథని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి సన్మానించారు. ఆర్టీసీ కరీంనగర్ రెండవ డిపోలో సుదీర్ఘకాలం సేవలు అందించి పదవి విరమణ చేసిన రమేష్ రెడ్డి సేవలను ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ ప్రమర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చిన్ననాటి మిత్రులు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి సత్యనారాయణ అనారోగ్యంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

## జగిత్యాల ఇండికా టాక్సీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా సలీమ్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల ఇండికా టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన యూని యన్ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కార్యదర్శిగా మహ్మద్ అజర్, ఉపాధ్యక్షుడిగా ఫెరోజ్ ఖాన్, కోశాధికారిగా షాహిద్ ఖాదర్ ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బాధ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. నూతన కార్యవర్గం డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన భాద్యులు వెల్లడించారు.



## విద్యార్థుల దాహార్తి తీర్చిన డైమండ్ కింగ్స్,నైట్స్ యూత్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి విద్యార్థుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య పేర్కొన్నారు.జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రవిన్, శేఖర్, రవిల చొరవతో డైమండ్ కింగ్స్, నైట్స్ యూత్ సభ్యులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శుద్ధ తాగునీటి ప్లాంట్ను స్థానిక సర్పంచ్ వడ్లూరి శంకరమ్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల సౌకర్యార్థం యూత్ సభ్యులు ముందుకు వచ్చి వాటర్ ప్లాంట్తో పాటు శౌచాలయాలకు తలుపులు అమర్చడం గొప్ప విషయమన్నారు. యువత ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని,పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రహరీ నిర్మాణ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా,ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

**ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి.**

**జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత**



**జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు డిమాండ్ చేశారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కా రానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటా యించాలని, ప్రభుత్వ ఉద్యోగు లకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం, దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, హైదర్, రమణారెడ్డి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు కోరేపు రాజకుమార్ చంద్రశేఖర్, నరేష్, జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపెల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, శశిధర్, బూరం సంజీవ్, అజీమ్, వినోద్, మల్లేశం, గోపి, వరప్రసాద్, గంగ మల్లయ్య, రాజకుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరీష్, నరేష్, సాజిద్ పాషా, గౌస్, శంకర్ గౌడ్, మనోజ్, యూనియన్ సీనియర్ నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



అహింస,సత్యం,శాంతి మార్గాల్లో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం జగిత్యాల పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా పురాణిపేట,మంచినీళ్ల బావి,గాంధీనగర్ ప్రాంతాల్లోని గాంధీజీ విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్,డీసీసీ అధ్యక్షుడు గజెంగి నందయ్య,మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో జగిత్యాల పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు,ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా,సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత కేవలం మున్సిపాలిటీదే కాదని,ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే స్వచ్ఛ జగిత్యాల సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి జగిత్యాలను ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీకి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.అనంతరం డీసీసీ అధ్యక్షుడు గజెంగి నందయ్య మాట్లాడుతూ,మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా మార్గం విశ్వవ్యాప్తంగా ఆదర్శనీయమని పేర్కొన్నారు.ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా వ్యవహరిస్తూ ఇంటి వద్దే తడి,పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని,రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాయకత్వంలో జగిత్యాల పట్టణం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, కౌన్సిలర్లు ఆవారి పవిత్ర,శివకేశరి బాబు, బడుగు పద్మ రాజేందర్,అల్లాల సరిత రమేష్ రావు,పంబాల సుజాత రాము,బొల్లారపు స్వప్న గిరిధర్,గాజుల లావణ్య మహేష్,దయాల చంద్రకళ శంకర్,దుమాల రాజ్ కుమార్, అయూబ్ ఖాన్,చీటి లక్ష్మీనారాయణ,ఖాజా కమలుద్దీన్,మాజీ కౌన్సిలర్లు, నాయకులు జుంబర్తి శంకర్,మేక పవన్,ప్రవీణ్ రావు,వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి విశ్రాంత విద్యుత్ ఇంజనీర్ల ఉదారత 50 వేల విరాళం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా విశ్రాంత విద్యుత్ ఇంజనీర్ల సంఘం తమ సామాజిక బాధ్యతను చాటుకుంది.జగిత్యాల సమీపంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి 50 వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేసింది.ఈ సందర్భంగా ఆశ్రమ నివాసితులైన వృద్ధులకు,అనాథలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి కే.లక్ష్మయ్య మాట్లాడుతూ సమాజంలోని దిక్కులేని వృద్ధులు,అనాథలను ఆదుకోవడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తోందన్నారు.గత 22 ఏళ్లుగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,ఇప్పటివరకు 8 లక్షల మేర ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు.భవిష్యత్ అత్యవసరాలు,సేవా అవసరాల కోసం మరో 12 లక్షలను బ్యాంకు డిపాజిట్ల రూపంలో భద్రపరిచినట్లు ఆయన వెల్లడించారు.సంఘం అధ్యక్షుడు,ఎన్పీడీసీఎల్ మాజీ డైరెక్టర్ పి.గణపతి మాట్లాడుతూ ఆపదలో ఉన్న అనాథలు,వృద్ధుల సంక్షేమం కోసం తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.అత్యవసర సమయాల్లో ఆశ్రమ నిర్వాహకులు సంప్రదిస్తే మరింత ఆర్థిక సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్,ఏడీఈ వరుణ్ కుమార్,ఏఈలు సుందర్,అశోక్ రెడ్డి,విశ్రాంత ఇంజనీర్లు ఆనందరావు,గోపాలరెడ్డి,నదాశివరెడ్డి, గణేష్‌లతో పాటు వృద్ధాశ్రమ నిర్వాహకులు టీవీ సూర్యం,ముమ్మాడి నాగభూషణం,బెజ్జెంకి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## బెల్టు షాపుల మూసివేతకు అంకిరెడ్డిపల్లె గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త**



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో బెల్టు షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది.అక్టోబర్ 2న గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రాగుల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దల సమక్షంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ అక్రమ బెల్టు షాపుల వల్ల మహిళల భద్రతకు, కుటుంబాల ఆర్థిక పరిస్థితికి, యువత భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతోందని, బెల్టు షాపులు మూసివేస్తే గ్రామంలో తాగుడు సమస్యకు అడ్డుకట్ట పడి ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. అంకిరెడ్డిపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.తీర్మానాన్ని ఉల్లంఘించి అక్రమంగా మద్యం విక్రయిస్తే రూ.10 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. బెల్టు షాపులు నిర్వహించకుండా ప్రజలు, యువత, మహిళా సంఘాలు సహకరించాలని కోరారు.

## బెల్ట్ షాపులు తొలగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

**తుంగతుర్తి. అక్టోబర్ 2. ప్రభాత వార్త**

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను తొలగించాలని గ్రామస్థులు శుక్రవారం గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రశాంత వాతావరణానికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ మేరకు గ్రామంలోని వివిధ యూత్ క్లబ్ ల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు కలిసి సర్పంచ్ కు వినతిపత్రం అందించారు. బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల సంక్షేమం, గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

## రక్షక బట నిలయములో స్వచ్ఛ కార్యక్రమం

**ముస్తాబాద్ ప్రభాతవార్త**




దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య మంత్రిగా, ప్రధానమంత్రిగా25 సంవత్సరాల సుదీర్ఘమైన స్వార్థరహిత ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని,కేంద్ర, రాష్ట్ర పార్టీపిలుపు మేరకు సేవాసంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల పోలీసు స్టేషన్ లో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్లక్రాంతి పిలుపులో భాగంగా బీజేపీ ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ పట్టణంలో బృహత్తర శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల అధ్యక్షులు సొల్లక్రాంతి స్వయంగా చేతిలో చీపురు పట్టి శుభ్రంచేసి, కార్యకర్తలకు,ప్రజలకు సేవా స్ఫూర్తిని చాటారు.ఈ సందర్భంగా సొల్ల క్రాంతి మాట్లాడుతూ అధికారం అంటే హోదా కాదు అదొక బాధ్యత అని ప్రధాని నరేంద్ర మోదీ గత 25 ఏళ్లుగా నిరూపిస్తున్నారు. సమాజంలోని ప్రతి వ్యవస్థను,ప్రతి కార్యాలయాన్ని పరిశుభ్రంగా,పారదర్శకంగా ఉంచుకోవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన బహుమతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లాకౌన్సిల్ మెంబర్ అంజగౌడ్,ప్రధాన కార్యదర్శి గోపి,మహేశ్వరి,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,కోలా కృష్ణా,వార్డు సభ్యులు మార్గాల వేణుగోపాల్,బాధనరేష్, శక్తి కేంద్ర ఇంచార్జీలు వరి వెంకటేష్,చిగురు వెంకన్న, కటకం మహేష్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు,యాదగిరి, వినయ్,హరీష్, నరసింహులు, కట్ల అజయ్, మహంకాళి అజయ్, మండల బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్ముల అడుగుజాడల్లో నడవాలి

**నేర ప్రవృత్తి, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే తత్వాన్ని విడనాడాలి.**

**- జిల్లా ఎస్పీ కె. నరసింహ.**




**సూర్యాపేట, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, ధర్మం అనే మార్గాలను అనుసరించి దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఏకతాటిపై నడిపించారని, దేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని అన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి లాల్ బహా దూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్న ఎస్పీ..జై జవాన్-జై కిసాన్ నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశాభివృద్ధిలో రైతుల ప్రాధాన్యతను చాటి చెప్పారని తెలిపారు. దేశ రక్షణ, వ్యవసాయ రంగాల అభివృద్ధికి శాస్త్రి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజానికి ఇబ్బందులు కలిగించే నేర ప్రవృత్తిని, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే తత్వాన్ని విడనాడి ప్రతి ఒక్కరూ మంచి వ్యక్తిత్వంతో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ డీఎస్పీ నరసింహాచారి, ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్‌కుమార్, జానయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, క్లోజ్ టీం ఇన్‌స్పెక్టర్ నవీన్, సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, రవాణా ఆర్ఎస్ఐ సురేశ్, ఎస్ఐలు సాయిరాం, అన్వర్, అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్‌తో పాటు ఆర్మ్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల నరసింహులు శత జయంతి వేడుకలు

**తిరుమలగిరి అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, తన వాదన పటిమ తో కోర్టుల చేత తెలంగాణ టైగర్ గా ఖ్యాతికెక్కిన నల్ల నరసింహులు శత జయంతి ఉత్సవాలను శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విస్నూరు దేశ్ ముఖ్ ల ఆగడాలను తన సమయస్ఫూర్తితో అరికట్టి బలహీన వర్గాల కొరకు వీరోచిత పోరాటం చేసిన ఆయన ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు తుమ్మ చంద్రమోళి,చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరి బ్రహ్మం, సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు,జీఎంపీస్ జిల్లా అధ్యక్షులు కడెం మల్లయ్య, పత్తెపురం యాదగిరి,పద్మశాలి సంఘం నాయకులు మూడ వెంకన్న, ఏల్లే మల్లయ్య,మద్దూరి గోవర్ధన్, వంగరి సోమకృష్ణ, వంగరి సోమయ్య, మిరియాల యాదగిరి, గుండెటి కృష్ణమూర్తి,మూడ నాగరాజు, దుస్స వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ సిరిసిల్లే మనందరి లక్ష్యం

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి**

**సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త**

గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సిరిసిల్లను పూర్తి స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక నిమజ్జన స్థలాల వద్ద ప్రత్యేక శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పరిశుభ్రత అనేది ఒక్క మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ సహకరించినప్పుడే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యమవుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తడి, పొడి, శానిటరీ వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు.అనంతరం కమిషనర్ ఎండీ ఖదీర్ పాషా మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వీప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్లు ఎర్రం వెంకట్రాజ్యం, మామిడాల మహేష్, బుర్ర నారాయణగౌడ్, కూర భాగ్యలక్ష్మి మ్మ, మెరుగు మంజుల, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సోహెల్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..



**తంగళ్లపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్లపల్లి మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలిచిన గొప్ప పథకం కల్యాణ లక్ష్మి అని, కేసీఆర్ పాలనలోనే పేదలకు నిజమైన సంక్షేమం అందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ బండిదేవదాస్,కోడూరు భాస్కర్,సర్పంచ్ ప్రేమ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ వడగల మానస రాజు,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్,నాయకులు అబ్బాడి అనిల్ రెడ్డి, కడారి నవీన్ రెడ్డి,దేవేందర్, కృష్ణ,అమర్ రావ్,కందుకూరి రామ గౌడ్,రాములు, శ్రీకాంత్ రావు,పూసపల్లి సరస్వతి,కోడం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.గాంధీజీ అహింస,సత్యాగ్రహ మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు.అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు.గ్రామాల అభివృద్ధి,ప్రజల సమస్యలు,చేపట్టాల్సిన పనులపై గ్రామసభల్లో చర్చించారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.